ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 19, అక్టోబర్ 2026 16 పేజీలు





## భద్రాచలంలోనే రామలీలా విజయోత్సవం

**21న ఆలయంలో స్వామివారికి శమీ పూజ.. సాయంత్రం 6 గంటలకు జమ్మి మండపంలో రామలీల**

**ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో మారిన ఉత్సవ నిర్వహణ విధానం**

భద్రాచలం కల్చరర్, (ప్రభాతవార్త):



# ఆలయాల అభివృద్ధికి రూ.2500 కోట్లు

**భద్రాచలం అభివృద్ధికి రూ.276 కోట్లు..**

**బాసర ఆలయానికి రూ.354 కోట్లు**

**ప్రజా సంక్షేమమే మా అజెండా..ప్రతి కుటుంబం బాగుండటమే లక్ష్యం**

**రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు..**

**నాచారం ఆలయానికి రూ.44 కోట్లతో రహదారి**

**సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా**

**విద్యార్థుల భవిష్యత్తే.. మన రాష్ట్ర భవిష్యత్తు**

**మరో బీటీ రోడ్డు మంజూరుకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హామీ**

సభలో...

ఏన్కూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18

రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఏన్కూరు మండలం నాచారంలోని అద్భుత వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆయన, ఆలయానికి వెళ్లే రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయానికి భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రూ.44 కోట్లతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు



# బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో..

**ప్రకృతిని అమ్మగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ**



వివరాలు లోపలి పేజీల్లో...



## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతిని అమ్మగా కొలిచే పండుగ బతుకమ్మ. తొమ్మిదవ రోజు ఆదివారం సాయంత్రం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ తో పూజించి బతుకమ్మ ఆడారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా అమ్మవారిని కొలుస్తూ సంతోష వాతావరణంలో పండుగ నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని వివిధ వర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో

# ప్రైవేట్ రైటర్ల పెత్తనం!

**అధికారుల ఛాంబర్లలోకి నేరుగా ప్రవేశం.. వారు చెప్పిందే నిబంధనా?**

**గంటల తరబడి నిరీక్షిస్తున్న సామాన్యులు.. ప్రైవేట్ రైటర్లకు మాత్రం ప్రత్యేక ప్రాధాన్యత ఎలా**

**ప్రజలకు సేవలందించాల్సిన కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా ఏమిటి?**

**రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత ఎక్కడ? నిబంధనలు అమలు చేసేది ఎవరు?**




కొత్తగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ల పెత్తనం నడుస్తోందన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ప్రజలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ వ్యవహారాలు నిబంధనల ప్రకారం సాగాల్సిన కార్యాలయంలో కొంతమంది ప్రైవేట్ రైటర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బయట ఉండి డాక్యుమెంట్లు

2వ పేజీలో...

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ రైటర్ల పెత్తనం!

**మొదటి పేజీ తరువాయి..**

సిద్ధం చేయాల్సిన వారు నేరుగా సబ్‌రిజిస్ట్రార్ ఛాంబర్‌లోకి వెళ్లి ఫైళ్లు సమర్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో సామాన్య ప్రజలకు ఒక న్యాయం.. ప్రైవేట్ రైటర్లకు మరో న్యాయమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**వారు చెబితేనే పనులు జరుగుతున్నాయా?**

రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకుని, తమ వంతు కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటోందని పలువురు వాపోతున్నారు. మరోవైపు, కొంతమంది ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు నేరుగా అధికారుల ఛాంబర్లలోకి వెళ్లి ఫైళ్లు అందజేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కార్యాలయంలో ప్రైవేట్ రైటర్లదే పైచేయిగా మారిందా? వారు చెప్పినట్లుగానే వ్యవహారాలు సాగుతున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రాధాన్యతపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**నిబంధనలు సామాన్యులకేనా?**

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన విధివిధానాలు వర్తించాలి. కానీ ప్రైవేట్ రైటర్లు నేరుగా ఛాంబర్లలోకి వెళ్లి ఫైళ్లు సమర్పిస్తుంటే, సాధారణ ప్రజలు మాత్రం తమ పనుల కోసం నిరీక్షించాల్సి వస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సంబంధిత వ్యక్తులకు కల్పించాల్సిన ప్రాధాన్యత, ఇతరుల ప్రవేశానికి సంబంధించిన నిబంధనలు స్పష్టంగా అమలవుతున్నాయా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కార్యాలయంలో ఎవరు ఎక్కడి వరకు వెళ్లాలి? ఫైళ్లు ఎవరు సమర్పించాలి? అన్న అంశాలపై స్పష్టమైన విధివిధానాలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రైవేట్ రైటర్ల పాత్రపై పర్యవేక్షణ ఏది?**

డాక్యుమెంట్లు తయారు చేయడంలో ప్రైవేట్ రైటర్ల పాత్ర ఉన్నప్పటికీ, ఆ పేరుతో అధికారిక వ్యవహారాల్లో తమకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నట్లు వ్యవహరించడం సరికాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది రైటర్లు కార్యాలయంలో స్వేచ్ఛగా తిరుగుతూ, నేరుగా అధికారుల వద్దకు వెళ్లి ఫైళ్లు అందజేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో వారి కార్యకలాపాలపై పర్యవేక్షణ అవసరమనే డిమాండ్ వినిపిస్తోంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎవరికైనా ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నారా? అలా జరిగితే దానికి కారణాలేమిటి? అనే అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**సామాన్యులకు ఇబ్బందులు తొలగేదెప్పుడు?**

భూములు, ఇళ్లు, ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు అనవసర ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ప్రైవేట్ రైటర్లకు, సాధారణ ప్రజలకు మధ్య ఎలాంటి తేడా లేకుండా నిబంధనల ప్రకారం పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కార్యాలయాల్లో అనధికార ప్రవేశాలకు అవకాశం లేకుండా చూడటం, ఫైళ్ల సమర్పణకు స్పష్టమైన విధానం అమలు చేయడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత పాటించడం ద్వారా ప్రజలకు న్యాయం చేయవచ్చని అభిప్రాయపడుతున్నారు.

మొత్తానికి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ రైటర్ల పాత్ర, వారి ప్రవేశం, ఫైళ్ల సమర్పణ విధానంపై వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ కార్యాలయం ప్రజల కోసం పనిచేయాలి తప్ప, కొంతమంది ప్రైవేట్ వ్యక్తుల కనుసన్నల్లో నడుస్తోందన్న భావన కలగకూడదు. నిబంధనలు అందరికీ సమానంగా అమలవుతాయా? సామాన్యులకు సకాలంలో సేవలు అందుతున్నాయా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.



# రుద్రంపూర్‌లో రోడ్డు భద్రతపై గ్రామసభ

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..**

**హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి సీఐ సూచన..**

**రోడ్డు భద్రతకు గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు**

**రుద్రంపూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రుద్రంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బానోత్ కేస్లీ అధ్యక్షతన అరైవ్ అలీవ్ రోడ్డు భద్రతపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేసి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగాన్ని నివారించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గ్రామసభలో తీర్మానించారు. రుద్రంపూర్ హైవేపై బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, పాఠశాల ఎదుట సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. పశువుల సంచారాన్ని నియంత్రించాలని, సింగరేణి కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేయగా, రోడ్డు లెవలింగ్ చేయిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యతని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామసభలో ఎస్ఐ, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పూల వేడుకలతో గ్రామీణ సంస్కృతికి జీవం

**సంప్రదాయాలను భావితరాలకు అందించాలి**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

పూలను పూజించి ప్రకృతితో మమేకమయ్యే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని, గ్రామీణ శ్రమజీవుల ఐక్యతకు ఈ సంబరాలు నిదర్శనమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, కొత్తగూడెం పట్టణ పరిధిలోని బస్తీలు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆటపాటలతో జరుపుకుంటున్న వేడుకలను ఆయన నేరుగా సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సీబీ నగర్, పాత కొత్తగూడెం, విద్యానగర్, శ్రీనగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన పూట్లను సందర్శించి, సామూహిక బతుకమ్మల నిమజ్జనోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లె పండుగలు మానవ సంబంధాలను బలోపేతం చేస్తాయని, ఆడపడుచుల ముఖాల్లో ఆనందం నింపే ఇలాంటి మహోన్నత సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని, పండుగ సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ప్రజాప్రతినిధులు, స్థానిక కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ దీవెనలతో లోకమంతా సస్యశ్యామలం

**అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

అమ్మల కన్న అమ్మ పెద్దమ్మ దీవెనలతో లోకమంతా సుభిక్షంగా ఉంటుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం గట్టాయిగూడెం, బొల్లోరిగూడెంలో నిర్వహించిన అమ్మవారి పూజల్లో పాల్గొని, అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిత్యం అమ్మవారిని పూజించడం ద్వారా సకల సౌభాగ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, పైడిపల్లి జయలక్ష్మి, కృ. మల్లెల స్వప్న, సీరపు సుగుణ, నూకల సరిత, దంతెబోయిన నరేష్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితుడికి అండగా తూము చౌదరి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు జార్పుల లాలు ఇటీవల అగ్నిప్రమాదంలో కుడిచేతికి తీవ్ర గాయాలపాలవడంతో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి ఆయనను పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకుని మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న ప్రశాంతినగర్ సర్పంచ్ అజ్మీరా లైలాను పరామర్శించారు. గోరియతండ గ్రామ పెద్ద శివను కలిసి గ్రామాభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్, పూనెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ నాయకుడు ఎండీ గౌస్ పాషా, గోలి శ్రీను, భట్టు శంకర్, జానకిరామ్ పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**రుద్రంపూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

గౌతంపూర్ కాలనీలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ భక్తులు, ఆడపడుచుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేసింది. సింగరేణి కాలనీవాసులు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో ఆలయానికి చేరుకుని ముందుగా శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

# మహిషాసుర మర్దనీ దేవి అలంకరణలో స్వర్ణదుర్గమ్మ

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ స్వర్ణదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి పంచామృత స్నపనం, విశేష హోమం, చండీ హోమం, కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన నిర్వహించారు. రాత్రి శ్రీ మహిషాసుర మర్దనీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కొత్తగూడెంలో ఘనంగా గ్యార్వీ వేడుకలు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

అహలే సున్నత్వల్ జమాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం జామియా మసీదులో గ్యార్వీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నవితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఆళ్ల మురళి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ గౌరవ చైర్మన్ ఎం.ఏ. రజాక్, చైర్మన్ మహమ్మద్ గౌస్ మొహినుద్దీన్, అధ్యక్షుడు మహమ్మద్ యుసుఫ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సైన్ ఖాన్, ఇతర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**పటిష్ట పోలీసు బందోబస్తు**

**కొత్తగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆదివారం రాత్రి సద్దుల బతుకమ్మతో అంగరంగ వైభవంగా ముగిశాయి. చివరి రోజు కావడంతో పట్టణంలోని గోధుమవాగు, మురిడివాగు పరిసరాలు ఆడపడుచుల ఆటపాటలు, బతుకమ్మ పాటలతో సందడిగా మారాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.సద్దుల బతుకమ్మ వేడుకల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నగర మేయర్, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు వేడుకల్లో పాల్గొని మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, పూల పండుగ వైభవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

# ముత్యాలమ్మ ఆలయానికి బోరుబావి,మోటారు వితరణ ..

**భక్తుల దాహార్తి తీర్చేందుకు ముగ్గురు దాతల ముందడుగు**

**ములకలపల్లి అక్టోబర్ 18, ప్రభాతవార్త :**

ఆలయానికి వచ్చే భక్తులకు నీటి సౌకర్యం కల్పించేందుకు ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ముగ్గురు దాతలు ముందుకొచ్చారు. మండలంలోని ముత్యాలంపాడు గ్రామ శివారులో ఉన్న ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో తమ సొంత ఖర్చులతో బోరుబావి తవ్వించి, విద్యుత్ మోటారును ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన పోడియం శ్రీను, మడివి రాంబాబు, కుంజా రాంబాబు ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఆదివారం ఏర్పాటు చేసిన విద్యుత్ మోటారును స్థానిక సర్పంచ్ కల్లూరి కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజహితం కోసం దాతలు చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

దాతల ఔదార్యంపై గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈసం వెంకన్న, మడకం శ్రీనివాస్, కణితి చిట్టిబాబు, ఈసం నాగేంద్రబాబు, కీసర లక్ష్మణరావు, సున్నం ముత్యాలరావు, తాటి సత్యం, కుంజా బుల్లారావు, కుంజా రాజేష్, పోడియం రాజు, ఊకే రాజులు తదితర గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## తల్లాడ లో డిప్యూటీ సీఎం భట్టికి సన్మానం



**తల్లాడ అక్టోబర్ 18 ప్రభాతవార్త**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఏన్కూరు మండల పర్యటనలో భాగంగా కొద్దిసేపు తల్లాడ లో ఆగడంతో కాంగ్రెస్ నాయకులు సన్మానించారు స్థానిక రింగ్ రోడ్ సెంటర్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీరెడ్డి జిల్లా కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపు సుధాకర్ మంగాపురం సర్పంచ్ డి నాగ నరసింహారావు ఉప సర్పంచ్ చింటూ పైడిపల్లి రవి మల్లారం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ తాళ్ల జోసెఫ్ పగడాల లచ్చిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి మోకర ప్రసాద్ బీసీ సెల్ అధ్యక్షుడు కోడూరు రాము సేలం కోటారెడ్డి కంచసాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తల్లాడ మండల విశ్వబ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడిగా గంటల



**తల్లాడ అక్టోబర్ 18 ప్రభాతవార్త**

తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గా గంటల వెంకటాచారి ప్రధాన కార్యదర్శిగా ఇందోజు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం జరిగిన మండల కమిటీ సమావేశంలో మండల గౌరవ అధ్యక్షులుగా రుద్రాక్ష బ్రహ్మం బుల్లి శ్రీనివాసరావు బ్రహ్మలు ఉపాధ్యక్షుడిగా సంబోజు పరిపూర్ణాచారి కోశాధికారిగా బాజోజు శేఖర్ మహిళా కార్యదర్శిగా కత్రోజు సునీత గౌరవ సలహా దారులుగా తాటికొండ కృష్ణ రుద్రాక్ష నరసింహా చారి తాటికొండ సత్యనారాయణ లను ఎన్నుకున్నారు

## మిట్టపల్లి రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్




**తల్లాడ అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కేశవపురం సర్పంచ్ గోనిగండ్ల మాధవ్ కేశవపురం నుండి మిట్టపల్లి వెళ్లే రోడ్డు కు ఆదివారం మరమ్మతులు చేపట్టారు కేశవపురం నుండి మిట్టపల్లి వెళ్లే రోడ్డు కు రెండువైపులా చెట్లతో నిండి ప్రజలకు ఇబ్బంది కలుగుతుండగా ఈ విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా రెండు వైపులా చెట్లు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తన శక్తి మేర సర్పంచ్గా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్నాధ రమేష్ చావా నాగేశ్వరరావు మన్నేపల్లి రామారావు చిన్నంశెట్టి శ్రీనివాసరావు కట్ట కృష్ణమూర్తి వనిగళ్ళ కృష్ణమూర్తి పాల్గొన్నారు

## శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి



**ముదిగొండ, ప్రభాతవార్త:**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం బాణాపురం బస్టాండ్ సెంటర్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం వద్దకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎస్సై అశోక్ మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశించిన సమయాల్లోనే లౌడ్‌స్పీకర్లను వినియోగించాలని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. భక్తులందరూ సంయమనంతో వ్యవహరిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సైను కలిసిన కొమ్ము ప్రసాద్

**కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త ) :**

కూసుమంచి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సతీష్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు దళిత నాయకుడు కొమ్ము ప్రసాద్ తెలిపారు. మండలం చాలా ప్రశాంతమైన మండలంగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు. మండలంలో ఒకటి రెండు మినహా సమస్య ఆత్మక గ్రామాలు ఉండవని సమస్యలు సామరస్యంగా పరిష్కరించగలిగే విధంగా ఉంటాయని తెలిపారు. ప్రజలందరికీ బాధ్యతాయుతమైన సేవలు అందించి మనలను పొందాలని సూచించారు. డ్రగ్స్ గంజాయి రావణ పట్ల యువతను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి వాటి బారిన పడకుండా కాపాడాలని సూచించారు విధి నిర్వహణలో ప్రతి ఒక్కరి సలహాలు, సూచనలు తీసు కుంటూ ముందుకు వెళ్తానని తెలిపినట్లు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## కల్లూరు నూతన ఎస్సైగా నాగరాజు

**కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవా ర్త**




కల్లూరు నూతన ఎస్సైగా నాగరాజు యాదవ్ శనివారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు కాపాడటం పేకాట, జూదం ,కోడిపందాలు, అక్రమాలను అరికట్టడం లాంటివి కాపాడడం కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ప్రజలు నేరుగా రక్షక భట నిలయానికి వచ్చి కలిసి సమస్యలను విన్నవిస్తే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు సమాజంలో సమన్వయంతో శాంతియుత వాతావరణంలో జీవనాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు .

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

**మధిర అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మధిర పట్టణం శాంతి థియేటర్, ఎంఆర్ఎఫ్ టైర్స్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం స్కూటీపై వెళ్తున్న యువకుడు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడం తో తీవ్ర గాయాల పాలయ్యాడు. మంచినీళ్ల క్యాన్ తీసుకొని వెళ్తున్న యువకుడు అదుపుతప్పి డివైడర్ను బలంగా ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు. అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. 108కి సమాచారం అందించడం తో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న అంబులెన్స్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు జిలుగుమాడు గ్రామానికి చెందిన గుండె రణదీప్ (20) గా గుర్తింపు. ఇతను రైల్వే ఉద్యోగిగా పనిచేస్తున్న కిషోర్ కుమార్ కుమారునిగా సమాచారం. మధిర ఏరియా ఆసుపత్రి లో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇతనిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 4 కిలోల గంజాయి, నాటు తుపాకీ స్వాధీనం

### ఆరుగురు వ్యక్తులు అదుపులోకి..

### వేట సామగ్రి, బైక్, సెల్‌ఫోన్లు సీజ్

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త :**





అటవీ జంతువుల వేటకు ఉపయోగిస్తున్న నాటు తుపాకీ, మందుగుండు సామగ్రితో పాటు సుమారు నాలుగు కిలోల గంజాయిని అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, తదుపరి చర్యల నిమిత్తం దమ్మపేట పోలీసులకు అప్పగించారు. నమ్మదగిన సమాచారం మేరకు దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది కొడిశాలగూడెం గ్రామానికి చెందిన పెనుబల్లి కృష్ణ ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు బ్యాగుల్లో బ్రౌన్ కలర్ కవర్లలో చుట్టి ఉంచిన మూడు గంజాయి ప్యాకెట్లు, వేట సామగ్రి, ఒక నాటు తుపాకీ లభించాయి. ఇంటి బయట ఉన్న మోటార్ సైకిల్ ట్యాంక్ కవర్‌లో మరో గంజాయి ప్యాకెట్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం నాలుగు ప్యాకెట్లలో సుమారు నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దమ్మపేట మండల ఎంపీడీవోకు లిఖితపూర్వక సమాచారం అందించి, ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను పంచులుగా నియమించి స్వాధీన పంచనామా నిర్వహించారు. విచారణలో పెనుబల్లి నాగు, పెనుబల్లి రవి, తాటి సాయి కృష్ణ, పెనుబల్లి శ్రీను, తాటి నవీన్, సప్పిడి సమ్మయ్య అనే ఆరుగురు వ్యక్తులు గంజాయి కొనుగోలు, విక్రయాలతో సంబంధం ఉన్నట్లు అటవీ అధికారులు పేర్కొన్నారు. కూలీ పనుల ద్వారా వచ్చే ఆదాయం సరిపోక చింతూరు, డొంకరాయి, సీలేరు ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయి తీసుకొచ్చి స్థానికంగా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, కొంత గంజాయిని తాము కూడా వినియోగిస్తున్నట్లు వారు విచారణలో అంగీకరించినట్లు తెలిపారు. అలాగే పెనుబల్లి శ్రీను వద్ద నుంచి నాటు తుపాకీ, మందుగుండు సామగ్రి, ఇనుప ముక్కలు, నల్ల పౌడర్, కత్తి, టార్చ్ లైట్, సౌండ్ బాక్స్ ను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మత్తులో అడవిలో జంతువులను వేటాడి వాటి మాంసాన్ని తింటున్నట్టు నిందితులు తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి గంజాయితోపాటు ఒకనాడు తుపాకీ, వేట సామాగ్రి కిట్టు, పల్సర్ ద్విచక్ర వాహనం (టీజీ 28 బి 6782) ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యలు నిమిత్తం దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, అశ్వరావుపేట సిఐ నాగరాజు, దమ్మపేట ఎఫ్ఆర్ఓ శ్రీను, ఎస్సీ రాజేష్ కుమార్, పోలీస్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గురవయ్య మరణం తీరని లోటు

**కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త ) :** కూసుమంచి కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ వాది కనకం గురవయ్య మరణం తీరని లోటని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీజుద్దీన్ అన్నారు. వయోభారంతో మృతి చెందిన గురవయ్య భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆకారపు రవిచంద్ర, ఉపేందర్ ను పరామర్శించి, ఓదార్చాడు. గురవయ్య పార్టీ బలోపేతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నలగాటి బాలయ్య, బెల్లంకొండ కిరణ్, నాగులు మీరా, ఫణిందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# కొమరంభీం విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంపై ఎమ్మెల్యేతో చర్చ

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 18)

దుమ్ముగూడెం మండలం లో ములకపాడు గ్రామంలో నిర్మించిన, ఆదివాసీ ఆశ జ్యోతి ఆదివాసీ హక్కుల పోరాటం యోధుడు కొమరం భీమ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయుట కోసం భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావును దుమ్ముగూడెం మండల ఆదివాసీ ఐక్య కార్య చరణ కమిటీ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ బహిరంగ సభ తదితర



కార్యక్రమాల గురించి ఎమ్మెల్యేకు వివరించారు ఈనెల 22 న విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం గ్రామాల నుండి జన సమీకరణ చేయుట తదితర విషయాలపై స్థానిక ఎమ్మెల్యే తో నాయకులు చర్చించారు సలహాలు, సహకారాలు అందించాలి అని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో ఆదివాసీ ఐక్య కార్య చరణ వేదిక కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాసరావు కొమరం దామోదరరావు సోయం కామరాజు ముర్రం వీరభద్రం తునికి కామేశ్వరరావు వర్షా ముద్దు రాజు తెల్లం రామకృష్ణ పాల్గొన్నారు...




## విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి

చర్ల,అక్టోబర్18, ( ప్రభాతవార్త )



చర్ల మండలంలోని జిపి పల్లి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ సమీపంలో విద్యుత్ తీగ అకస్మాత్తుగా తెగిపడటంతో పుచ్చ రమణారెడ్డి అనే రైతు మృతిచెందాడు.శనివారం రాత్రి అకస్మాత్తుగా వచ్చిన గాలివాన బీపత్సవానికి విద్యుత్ వైర్ తెగిపడటంతో ఈ సంఘటన జరిగింది.విషయం తెలుసులున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అనంతరం మృతదేహాన్ని పొస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.పండుగ పూట అనుకోని ఘటన జరగడంతో కుటుంబ సభ్యుల్లో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న సీఐ వెంకటప్పయ్య



దుమ్ముగూడెం:ప్రభాతవార్త (అక్టోబర్ 18)

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని సీఐ వెంకటప్పయ్య అన్నారు మండలంలోని చిన్నబండి రేవు గ్రామంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రులలో భాగంగా శనివారం దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు ఈ సందర్భంగా పురోహితులు భీష్మ చారి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు సీఐ వెంకటప్పయ్య ఎస్సై జగన్మోహనాచారి లను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిఐ వెంకటప్పయ్య చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి భావంతో దేవి శరన్నవరాత్రులు నిర్వహించుకోవడం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందించ విషయమని ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొమ్ము నరేష్ బిల్లా చంద్రశేఖర్ కే సుమంత్ ఎన్ నిఖిల్ బి యశ్వంత్ టి సంతోష్ సిహెచ్ గోకుల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు



## దుర్గాష్టమి వేళ గోదావరి మాతకు నదీ హారతి



భద్రాచలం కల్చరర్, అక్టోబర్ 18( ప్రభాత వార్త)

:దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం భద్రాచలంలో గోదావరి మాతకు భక్తిశ్రద్ధలతో నదీ హారతి సమర్పించారు. భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి నదీ హారతి ఏడాదిగా కొనసాగుతోందని సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ తెలిపారు. గోదావరి పుష్కరాల నుంచి ప్రతిరోజూ నదీ హారతి నిర్వహించాలన్నది భక్తుల ఆకాంక్షగా ఉందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు, మురళి రమేష్ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మద్దులపల్లిలో తీరొక్క పూలతో గౌరమ్మను పూజించిన మహిళలు

కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :

కామేపల్లి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో జరుపుకున్న బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు, గ్రామస్తులు, యువజనులు, ప్రజా ప్రతినిధులు వేడుకలను జరుపుకోవడం జరిగింది. తొమ్మిది రోజులు పాటు మద్దులపల్లి లో సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కె. విక్రమ్ ఆధ్వర్యంలో మహిళలు తీరొక్క పూలతో గౌరమ్మను పూజించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను వేడుకల ద్వారా చాటి చెప్పి సబండ వర్గాల వారిలో సమైక్య స్ఫూర్తిని చాటిచెప్పారు. బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించా రు.మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సామ మోహన్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, వార్డు సభ్యులు జానపాటి వీరన్న, కొండ మహేష్, సంతోష్, కొట్టేరు శ్రీకాంత్, సామా రామ్ రెడ్డి, రెడబోతు గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా పింజరమడుగు గ్రామంలోని పాండవుల గుడి సెంటర్లో సద్దుల బతుకమ్మ వేడుకలను డేగల రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చివరి రోజు బతుకమ్మ ఆడి సాంప్రదాయ బద్దంగా వీడ్కోలు పలికారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు వింజం నాగభూషణం, గుజ్జర్లపూడి రాంబాబు, కిన్నెర రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 18)



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దాసాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో వెలిసియున్న అమ్మవారి శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవములు భాగంగా 8 రోజు శనివారం శ్రీదుర్గా దేవి అమ్మవారిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు దుర్గా దేవి అలంకరణలో



దర్శనమిస్తున్న అమ్మవారిని అనేకమంది భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు అమ్మవారికి నైవేద్యంగా భవానీలు భక్తులచే బియ్యం పాలు బెల్లం తో తయారుచేసిన ప్రసాదాన్ని 108 కుండలలో భక్తులు తలమీద ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వీర రాఘవరెడ్డి శ్రీనివాస్ తాతరావు హరిబాబు అంజిరెడ్డి నరేంద్ర సందీప్ శివ రమణమ్మ శ్యామలాదేవి సరోజ మరియు గ్రామస్తులు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు



దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 18)

దుమ్ముగూడెం మండలం కె.లక్ష్మిపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఆదివారం నిర్వహించారు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు మహిళల ఆటపాటలు, సంప్రదాయ నృత్యాలతో గ్రామమంతా పండుగ శోభను సంతరించుకుంది తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రకృతిని ఆరాధించే సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ మహిళలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మల చుట్టూ చేరి సామూహికంగా పాటలు పాడుతూ ఆడిపాడారు పూల పరిమళాలు బతుకమ్మ పాటల సందడి మహిళల కోలాహలంతో కె. లక్ష్మిపురం గ్రామం పండుగ కళను సంతరించుకుంది తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి గ్రామంలో ఐక్యత సోదరభావం సంప్రదాయాల పరిరక్షణకు సద్దుల బతుకమ్మ సంబురాలు ప్రతీకగా నిలిచాయి ఈ కార్యక్రమం లో నంది భద్రమ్మ యాస జయమ్మ నంది కృష్ణవేణి వినోద కొన్నే విజయ రేణుక సాంబలక్ష్మి కనుబుద్ది బిందు నిఖిత పద్మ యశోద సరిత కల్పనా అరుణ పావని చంద్రకల తదితరులు పాల్గొన్నారు

# ఈవీ వాహనదారుల కోసం ఏసీ క్యాబిన్ ఏర్పాటు

## ఖమ్మం జిల్లాలో తొలిసారిగా ప్రత్యేక సౌకర్యం

**ఖమ్మం టౌన్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):**

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగదారులకు




మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఖమ్మం నగరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈవీ వాహనాలు చార్జింగ్ చేసుకునే సమయంలో



వాహనదారులు సేదతీరేందుకు వీలుగా ఏసీ క్యాబిన్‌ను ఏర్పాటు చేశారు. ఖమ్మం-కోదాడ క్రాస్ రోడ్డులోని గుర్రాలపాడు గ్రామం వద్ద జయకృష్ణ ఆటో సర్వీస్‌కు చెందిన బీపీసీఎల్ రిటైల్ అవుట్‌లెట్‌లో శనివారం ఈ క్యాబిన్‌ను ప్రారంభించారు. బారు పద్మజ మాధవి, డ్ర బారు. రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్యాబిన్‌లో ఒకేసారి 10 నుంచి 12 మంది వరకు కూర్చునే అవకాశం ఉంది. వాహనాలు చార్జింగ్ అయ్యే వరకు ఎండ, వేడి నుంచి ఉపశమనం పొందుతూ సౌకర్యవంతంగా విశ్రాంతి తీసుకునేందుకు ఈ ఏర్పాటు ఉపయోగపడనుంది. ఖమ్మం జిల్లా (ఎస్.ఓ) బి. భావన చేపడుతున్నట్లు, వారి సలహా మేరకు ఈ ఏసీ కేబిన్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో చార్జింగ్ కేంద్రాల వద్ద



వాహనదారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

---

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ....

**డి.ఆర్డీ.ఏ శ్రీరాం.డి.ఆర్డీ.వో ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.**

**ప్రకృతిని అమ్మగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ**

**.పెవిలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహిళలు.**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 18:(ప్రభాతవార్త)



సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం,




ప్రకృతిని అమ్మగా కొలిచే పండుగ బతుకమ్మ అని డిఆర్డీఏ శ్రీరాం అన్నారు. తొమ్మిదవ రోజు ఆదివారం సాయంత్రం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో అట్టహాసంగా, ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో పెద్ద ఎత్తున మహిళలు, ఉద్యోగులు పాల్గొని ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ తో పూజించి మహిళలతో కలిసి మెలసి బతుకమ్మ ఆడి వారిని ఉత్తేజపరిచారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా అమ్మవారిని కొలుస్తూ సంతోష వాతావరణంలో పండుగ నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని వివిధ వర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు. ఈ వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఏన్కూరులో వైభవంగా దుర్గాదేవి అష్టమి అలంకరణ

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.

**ఏన్కూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

శ్రీ విజయ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఎనిమిదవ రో జు వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.రాయమాదారం..తిమ్మారావుపేట. .తూతక్కలింగాన్నపేట..నా చారం.. ఏన్కూరు గ్రామాల్లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణాలతో పాటు..డాక్టర్ నరసయ్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న ప్రాంగణంలో..చెరువుకట్ట బజారులోని దక్షిణముఖ అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మను ఎనిమిదవ రోజు శ్రీ దుర్గాదేవిగా సర్వాంగ సుంద రంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాతఃకాలార్చన..విఘ్నేశ్వర స్వామి



పూజ..పుణ్యాహవచ నం..రక్షాధారణ..అఖండ దీపస్థాపన..మండపారాధన..మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం..రుద్రహోమం..కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దసరా శరన్నవరాత్రుల్లో అష్టమి తిథి సందర్భంగా దుర్గతులను తొలగిం చే మహాశక్తి స్వరూపిణిగా శ్రీ దుర్గాదేవిని ఆరాధిస్తారని వేద పండితులు వివరించారు.పురాణాల ప్రకారం దుర్గము డనే రాక్షసుడిని సంహరించిన శక్తి స్వరూపిణిగా అమ్మవారు ప్రసిద్ధి చెందారని తెలిపారు.భవ బంధాల్లో చిక్కుకున్న మానవులకు అమ్మవారి అనుగ్రహం మోక్షాన్ని ప్రసాదిస్తుందని..దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల శత్రు బా ధలు తొలగి శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ..అర్చనలు, పూజా కైంకర్యాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బద్ధంగా బతుకమ్మలను పేర్చి..చప్పట్లు కొడు తూ గుండ్రంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు ఆలపించారు.అనంతరం బతుకమ్మలను నాగార్జునసాగర్ కాలువ లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు, యువతులు, గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

---




# అన్నదానం మహాదానం

## మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి



**ఖమ్మం అర్బన్ అక్టోబర్ 18 (ప్రభాత వార్త)**

అన్ని దానాల కన్నా అన్నదానం మహాదానమని మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అన్నారు. ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగో డివిజన్ పాండురంగాపురం లో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా దండా జ్యోతిరెడ్డి మాట్లాడుతూ.. శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా ఎనిమిదో రోజు అమ్మవారు దుర్గామాత అవతారంలో భక్తులందరిని ఆశీర్వదించాలని కోరారు. ఎలినివో ప్రభావంతో వర్షాలు లేక కరువు సంభవించే తరుణంలో వరుడు కరుణించి వర్షాలు కురిపించి పంటలు పండేలా చూడాలని అమ్మవారిని కోరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు కిరణ్ కుమార్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### లకారం ట్యాంక్ బండ్ పార్క్ ప్రాంతంలో షీ టీమ్ పోలీసుల పెట్రోలింగ్

**- అసభ్యకర ప్రవర్తన, ట్రిపుల్ రైడింగ్‌పై చర్యలు: షీటీమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ పార్క్ ప్రాంతంలో ఖమ్మం షీ టీమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్క్‌లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఒక జంటను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం నిబంధనల ప్రకారం కేసు నమోదు చేశారు.అదేవిధంగా, లాకారం, మమత రోడ్డు లో రాత్రి సమయంలో ఇద్దరు మైనర్లు బైక్‌పై బాలికలను ఎక్కించుకొని ట్రిపుల్ రైడింగ్ చేస్తూ, కేకలు వేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వారిని పట్టుకొని తదుపరి చర్యల నిమిత్తం ఖమ్మం వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు.యువత బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరంగా ప్రవర్తించకుండా, రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు భంగం కలిగించే చర్యలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రవర్తనపై షీ టీమ్ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# చావులోనూ చీకటిని తొలగించే వెలుగులయ్యారు!

### పుత్రశోకంలోనూ గొప్ప నిర్ణయం.. ఇద్దరు స్నేహితుల నేత్రదానం

### నలుగురికి చూపునివ్వనున్న భరత్ తేజ, సమీర్ కళ్లతో కొత్త వెలుగులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

కన్నబిడ్డలను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల గుండెల్లో దుఃఖం కట్టలు తెంచుకుంది. ఆ ఇంట వెలగాల్సిన దీపాలు ఆరిపోయాయి. అయినా.. తమ పిల్లలు భౌతికంగా దూరమైనా, వారి కళ్లతో మరికొందరి జీవితాల్లో వెలుగులు నిండాలనే గొప్ప ఆలోచన ఆ కుటుంబాల్లో కలిగింది. పుత్రశోకంలోనూ మానవత్వాన్ని చాటుతూ ఇద్దరు యువకుల కుటుంబ సభ్యులు నేత్రదానానికి



ముందుకొచ్చారు. పాల్వంచలోని కేటీపీఎస్‌కు వచ్చే కిన్నెరసాని కాలువలో కరకవాగు వద్ద ఈతకు దిగి మృత్యువాత పడిన రామవరం ప్రాంతానికి చెందిన స్నేహితులు భరత్ తేజ, సమీర్ కుటుంబ సభ్యులు ఈ మానవీయ నిర్ణయం తీసుకున్నారు. తమ పిల్లలు తిరిగిరారని తెలిసినా.. వారి కళ్లతో మరికొందరు ఈ ప్రపంచాన్ని చూడగలరన్న ఆశతో నేత్రాలను దానం చేశారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ వద్ద డాక్టర్ అగర్వాల్ నేత్ర నిధికి చెందిన కొత్తగూడెం టెక్నీషియన్ విష్ణు ఇద్దరు యువకుల నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సంబంధించిన పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

**కన్నీళ్ల మధ్య వెలిగిన మానవత్వపు దీపాలు..**

కడుపుకోతను దిగమింగుకుంటూ తమ పిల్లల నేత్రాలను దానం చేసిన కుటుంబాల నిర్ణయం పలువురిని కదిలించింది. ఒకవైపు బిడ్డలను కోల్పోయిన తీరని విషాదం.. మరోవైపు తమ పిల్లల కళ్లతో ఇంకొకరు ప్రపంచాన్ని చూడబోతున్నారనే ఓదార్పు. ఈ రెండు భావాల మధ్య ఆ కుటుంబాలు తీసుకున్న నిర్ణయం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. మరణంతో ఇద్దరు స్నేహితుల ప్రయాణం ముగిసినా.. వారి నేత్రాల ద్వారా మరికొందరి జీవితాల్లో కొత్త వెలుగు నిండనుంది. తాము చూడలేని లోకాన్ని.. తమ కళ్లతో మరికొందరు చూస్తారనే ఆలోచన, ఆ తల్లిదండ్రుల త్యాగానికి అసలైన అర్థాన్ని చేకూరుస్తోంది. ఇద్దరు యువకుల నేత్రదానం మరో నలుగురికి చూపునిచ్చే అవకాశం కల్పించిందనే భావన స్థానికంగా చర్చనీయాంశమైంది.

## పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులకు పుస్తకాలు,నగదు విరాళం

పాల్వంచ,అక్టోబర్ 18,ప్రభాత వార్త:




మీడియా సమాజానికి దిక్సూ చిలాంటిదని, ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిలాంటిదని కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి అన్నారు. ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి విచ్చేసిన ఆమె జర్నలిస్టుల కోసం పదివేల రూపాయల విలువైన జర్నలిజం పుస్తకాలను బహుకరించారు. అదేవిధంగా తమవంతుగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం రూ.10,016లు నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కల్పనా చౌదరి మాట్లాడుతూ, తాను పుట్టి పెరిగిన పాల్వంచ పరిసర ప్రాంతాలను విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ, ప్రత్యుపకారం ఆశించకుండా సమాజ సేవ చేస్తున్న కొల్లి ఫౌండేషన్‌కు తమవంతుగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, ఫౌండేషన్ ద్వారా చేసే కార్యక్రమాలలో భాగస్వాములమవుతామని తెలిపారు. కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, కొల్లి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో సేవా కార్యక్రమం

### అన్నదానం నిర్వహించిన దంపతులు

పాల్వంచ,అక్టోబర్ 18,ప్రభాత వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం దుర్గమ్మ మండపం వద్ద గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్, ఆయన సతీమణి లీలా ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్, జేఏసీ చైర్మన్ వీరు నాయక్, నంగారాభేరి రాష్ట్ర కార్యదర్శి కుశ నాయక్, గుగులోత్ భద్రు నాయక్, సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు అంగోత్ నగేష్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు బానోత్ భరత్ నాయక్‌తో పాటు పలువురు నాయకులు, గ్రామస్థులు హాజరై



కార్యక్రమాన్ని అభినందించారు. అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంలో దుర్గమ్మ భవానీ నిర్వహణ కమిటీ సభ్యులు మాలోత్ శ్యామ్ కుమార్, బానోత్ రవి, నునావత్ రాజా, ఇస్లావత్ లాలు, సిరి, మాలోత్ హరిలాల్, భూక్య హుస్సేన్ నాయక్, రవి, వీరేందర్ తదితరులు విశేషంగా సహకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తులకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

## దసరా క్రీడా సంబరాలు..

### గిరిజన యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

పాల్వంచ,అక్టోబర్ 18,ప్రభాత వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని తొగ్గూడెం గిరిజన గ్రామపంచాయతీలో దసరా పండుగ సందర్భంగా క్రీడా సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ కీసరి శుభ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో గ్రామానికి చెందిన పురుషులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డారు. పురుషుల కోసం క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించగా, మహిళల కోసం తాడు లాగే పోటీలను ఏర్పాటు చేశారు. పోటీలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా



సర్పంచ్ కీసరి శుభ మాట్లాడుతూ, గిరిజన యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకొని తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్న ఆమె, పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం పెంపొందుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## లక్ష్మీనారాయణ ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరపాలి

### కుటుంబానికి న్యాయం చేయాలి : పద్మశాలి సంఘం డిమాండ్

పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతల లక్ష్మీ ్రనారాయణ ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పద్మశాలి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. విధుల్లో వేధింపులు, మానసిక ఒత్తిడి ఏమైనా ఉన్నాయా అనే కోణంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆడేపు రమాకాంత్, ఎర్రగుంట సాంబశివరావు, గుగ్గిళ్ల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్మీనారాయణ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### కుటుంబానికి న్యాయం చేయాలి

పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అనంతుల లక్ష్మీ ్రనారాయణ మృతి అత్యంత బాధాకరమని తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఆలే బాలకృష్ణ అన్నారు. ఆదివారం పాల్వంచలో



నిర్వహించిన లక్ష్మీ ్రనారాయణ అంత్యక్రియల్లో పాల్గొని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మీ ్రనారాయణ అకాల మరణం సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. మానసిక వేధింపులు, బెదిరింపులకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షి ంచాలని ప్రభుత్వాన్ని కోరారు. లక్ష్మీ ్రనారాయణ కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి పద్మశాలీ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని ఈగ వెంకటేశ్వర్లు, ఆలే బాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## అనంతుల లక్ష్మీనారాయణ అంత్యక్రియలు

పాల్వంచ,అక్టోబర్ 18,ప్రభాత వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అనంతుల లక్ష్మీ ్రనారాయణ మృతి పట్ల తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలే బాలకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం పాల్వంచలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు కూడా పాల్గొన్నారు. లక్ష్మీ ్రనారాయణ అకాల మరణం పద్మశాలీ ఉద్యోగుల సంఘానికి తీరని లోటని రాష్ట్ర నాయకత్వం పేర్కొంది. ఆయన మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మానసిక వేధింపులు, బెదిరింపులకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరిపి దోషులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. లక్ష్మీనారాయణ కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ కష్ట సమయంలో కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని ఈగ వెంకటేశ్వర్లు, ఆలే బాలకృష్ణ తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

రుద్రంపూర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త



లైన్ తండా గ్రామ సర్పంచ్ నరేష్, కృష్ణ ఆధ్వర్యంలో రాజ్ మొహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ (రుద్రంపూర్) చైర్మన్ పాషా జునైద్ సహకారంతో లైన్ తండాలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యుల బృందం గ్రామస్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరయ్యారు. గ్రామీణ పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ఈ శిబిరం నిర్వహణకు కృషి చేసిన సర్పంచ్ నరేష్, కృష్ణ, ట్రస్ట్ చైర్మన్ పాషా జునైద్, వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుజాత, సిబ్బంది కె. దేవేందర్, అనిల్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓడినా ప్రజల మధ్యే ఉంటా.. నిత్యం ప్రజాసేవ చేస్తా!

### పేద కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక భరోసా అందిస్తున్న తేజావత్ సునీల్



ముదిగొండ, (ప్రభాతవార్త):

ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజల మధ్యే ఉంటూ, కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ తేజావత్ సునీల్ తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ప్రజాసేవ చేయడానికి పదవులు, గెలుపోటములు అడ్డంకులు కావని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవడమే తన లక్ష్యమని చాటుకుంటున్నారు. ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎస్సీ కాలనీకి చెందిన యర్ర చిన్న వెంకటేశ్వర్లు (యర్రయ్య), యడ్ల పాపయ్య కుటుంబాలను బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులతో కలిసి తేజావత్ సునీల్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. కష్టకాలంలో కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ తేజావత్ సునీల్ ప్రజలకు దూరం కాకుండా గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన ప్రజలకు సేవ చేయడం ఆపబోనని, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొంటున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలోనే ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులకు భిన్నంగా, కష్టాల్లో ఉన్న కుటుంబాలను పరామర్శిస్తూ ఆర్థికంగా చేయూతనివ్వడం ద్వారా తేజావత్ సునీల్ తన సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ఆయన అందిస్తున్న సహాయాన్ని బాణాపురం గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ప్రజలకు సేవ చేయడానికి పదవి అవసరం లేదని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పమే ముఖ్యమని ఆయన చేస్తున్న కార్యక్రమాలు చాటిచెబుతున్నాయి. ఈ క్రమంలో మరికంటి పిచ్చయ్య, పచ్చ సీతారామయ్య ,శిల్ప బ్రహ్మం,దేవరకొండ సత్తిబాబు,మరికంటి రాంబాబు, ఇస్మాయిల్, ధరావత్ వెంకటేశ్వర్లు, నెల్లూరి నరసింహారావు తమ్మారపు హుస్సేన్ వేముల గణేష్ పత్తిపాటి సహదేవ్ గ్రామ శాఖ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

### క్యాన్సర్ పై అవగాహన తప్పనిసరి బసవతారకం ట్రస్ట్ సేవలు అభినందనీయం

మధిర అక్టోబర్ 18 ప్రభాతవార్త

హైదరాబాద్ లోని బసవతారకం రెండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మధిరలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు విజయవంతమైంది. క్యాంపును



మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం ప్రముఖ వైద్యులు వాసిరెడ్డి రామనాథం క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులు చావా రామకృష్ణ గడ్డం శ్రీనివాస్ ములకలపల్లి మోహన్ రావు క్యాంపు ఆర్గనైజర్ గూడూరు సత్యనారాయణ తదితరులు ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని తొలి దశలో గుర్తిస్తే దానిని నిర్మూలించడం తో పాటు ప్రాణాపాయ పరిస్థితిలో నుండి కాపాడవచ్చునని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాల నుండి క్యాన్సర్ చికిత్స కోసం గుర్తింపు పొందిన బసవతారం ట్రస్ట్ పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు అందుబాటులో తన సేవలను విస్తృత పరిచేందుకు సామాజిక బాధ్యతతో స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు



చేయడం అభినందనీయమన్నారు. ఈ క్యాంపు ల ద్వారా గుర్తించిన వారికి ప్రత్యేక పరీక్షలతోపాటు అవసరమైన శస్త్ర చికిత్సలను అందించేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని క్యాంపు ఇంచార్జ్ గూడూరు సత్యనారాయణ తెలిపారు. అత్యాధునికమైన వైద్య పరికరాలతో క్యాంపులను నిర్వహించడం ద్వారా వేల రూపాయలతో చేయించుకునే పరీక్షలను



ఉచితంగా ట్రస్టు ద్వారా అందిస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్వహించిన క్యాంపులలో పలు కేసులను గుర్తించామన్నారు. ప్రజల్లో ఇప్పటికీ క్యాన్సర్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి లక్షణాల గుర్తింపు ఆలస్యం రావడం వలన ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తుతున్నాయి అన్నారు. శరీరంలో ఏదైనా అనారోగ్య కారక పరిస్థితులు గుర్తిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించి పరీక్షలు నిర్వహించుకోవాలని క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. మధిర రిక్రియేషన్ క్లబ్ సామాజిక సేవ బాధ్యతలు పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. సుమారు 500 మందికి పరీక్షలు రిక్రియేషన్ క్లబ్బులో నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంపుకు మధిర పట్టణంతోపాటు పరిసర మండలాలు సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున



మహిళలు పురుషులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. 500 మందికి పైగా క్యాంపుకు హాజరు కాగా వీరిలో కొంతమందికి పాజిటివ్ లక్షణాలు కనిపించిన నేపథ్యంలో ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం కోసం రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం శ్రీరక్ష ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు ఈ క్యాంపు లో ఖమ్మం కు చెందిన శ్రీరక్ష ఆసుపత్రి అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవి) ఆధ్వర్యంలో వైద్యులు సిబ్బంది ప్రత్యేకమైన రక్త పరీక్షలను బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి తమవంతు సేవలందించారు. శిబిరానికి హాజరైన మధిర రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి అల్పాహారం భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ బాధ్యులు పేర్ల కొండలరావు కొంక రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు....

### హాజరైన సింగరేణి జిఎం వెంకటాచారి..

. సత్తుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవా ర్త

సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని పివిఎన్ఆర్ సెంటనరి కాలనీలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఫ్యామిలీ డే బతుకమ్మ వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఏరియా జిఎం సిరికొండ వెంకటాచారి సేవా ప్రెసిడెంట్ శ్రీమతి ఇందిరా దేవి, కిష్టారం ప్రాజెక్ట్ అధికారిసునీల్ వర్మ, ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్, కె. సోమశేఖర రావు, బ్రాంచ్ సెక్రటరీ ఏఐటీయూసీ యస్ సుధాకర్ వైస్ ప్రెసిడెంట్, ఐ ఎన్ టి యు సి బి కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ వేడుకలలో అధికారుల ఫ్యామిలీ మెంబర్స్,



ఉద్యోగుల ఫ్యామిలీ మెంబర్స్, అందరూ కలసి మెలసి ఆనంద ఉత్సవాల మధ్య ఫ్యామిలీ డే బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినారు.




## అంగరంగ వైభవంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

### భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, బతుకమ్మ సంబరాలు



బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామంలో ఆదివారం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



నిర్వహిస్తూ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఉత్సవాల్లో ఆదివారం కావూరి రమేష్.జ్యోతి దంపతులు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న ఉత్సవాల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్నారు. అమ్మవారి పూజల్లో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను మహిళలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సంబరాలు చేసుకుంటున్నారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## .పూల బతుకమ్మలకు వీడ్కోలు.. ఆటపాటలతో మహిళల సందడి..

మధిర, అక్టోబర్ 18 ప్రభాతవార్త

దసరా ఉత్సవాలలో భాగంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో కొలిచిన భక్తులు ఆదివారం సద్దుల బతుకమ్మ రూపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటపాటలతో అమ్మవారికి వీడ్కోలు పలికారు. రంగురంగుల పుష్పాలతో భక్తిశ్రద్ధలతో కూడిన అలంకరణలతో అమ్మవారిని కొలిచి మహిళలు వెలుగు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించి విధంగా అమ్మవారికి నైవేద్యాలను ఏర్పాటు చేసి మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. పట్టణంలోని పలు ఆలయాల వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల సంబరాల్లో పాల్గొని ఆడి పాడారు. అనంతరం ప్రత్యేక ఊరేగింపులతో బతుకమ్మలను వైరా ఏరులో మధిర పట్టణంలో చెరువులో జల హారతిని నిర్వహించి సాంప్రదాయ రీతిలో అమ్మవారికి వీడ్కోలు పలికారు. ఇదిలా ఉండగా అమ్మవారి మండపాల వద్ద చివరి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణలు కమిటీల ఆధ్వర్యంలో చేపట్టారు.





# ఆలయాల అభివృద్ధికి రూ.2,500 కోట్లు





**భద్రాచలం అభివృద్ధికి రూ.276 కోట్లు..**

**బాసర ఆలయానికి రూ.354 కోట్లు**

**ప్రజా సంక్షేమమే మా అజెండా..ప్రతి కుటుంబం బాగుండటమే లక్ష్యం**

**రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు..**

**నాచారం ఆలయానికి రూ.44 కోట్లతో రహదారి**

**సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా**

**విద్యార్థుల భవిష్యత్తే.. మన రాష్ట్ర భవిష్యత్తు**

**మరో బీటీ రోడ్డు మంజూరుకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హామీ**

**ఏన్కూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18**

రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఏన్కూరు మండలం నాచారంలోని అద్భుత వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆయన, ఆలయానికి వెళ్లే రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయానికి భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రూ.44 కోట్లతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రామదాసు నాయక్ పట్టుదలతో ఈ రహదారికి నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. రహదారి నిర్మాణంతో భక్తులకు సౌకర్యం కలగడమే కాకుండా స్థానికంగా వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి సుమారు రూ.2,500 కోట్లతో పనులు చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాలు, అక్కడి ఆలయాల అభివృద్ధికి రూ.2,000 కోట్లను ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రూ.276 కోట్లు, బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.354 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

**సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా**

ప్రజల కుటుంబ అవసరాలను తీర్చడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, 71 లక్షల మంది రైతులకు రైతు భరోసా, 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, అర్హులైన వారికి సామాజిక భద్రత పింఛన్లు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.



**విద్యార్థుల భవిష్యత్తుకు ప్రత్యేక చర్యలు**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకం అమలు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, వైరా నియోజకవర్గానికి కూడా ఈ పాఠశాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను కూడా కేటాయించామన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, ప్రపంచంతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొన్నారు. రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లురాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి సుమారు రూ.90 వేల కోట్లతో పనులు చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. విద్యుత్ డిమాండ్ 20 వేల మెగావాట్లకు పైగా పెరిగినా నిరంతర సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత పదేళ్లలో రాష్ట్రంపై సుమారు రూ.8.20 లక్షల కోట్ల అప్పుల భారం పడిందని, ప్రస్తుతం అసలు, వడ్డీల చెల్లింపులకు ప్రతి నెలా సుమారు రూ.6,600 కోట్లు వెచ్చించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అయినప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

నీటిని పొదుపుగా వినియోగించాలిఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని భట్టి విక్రమార్క హెచ్చరించారు. తాగునీటితోపాటు పశువులు, పక్షుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని గమనించి మోటార్లను వినియోగించాలని రైతులను కోరారు. నీటి పొదుపుపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల సూచనలతో ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని పేర్కొన్నారు.

మరో బీటీ రోడ్డు మంజూరుకు హామీవైరా నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే పలు రహదారులను మంజూరు చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. నాచారం గ్రామం నుంచి జూలూరుపాడు మీదుగా తల్లాడ-భద్రాచలం ప్రధాన రహదారిని కలిపేలా గన్నవరం, నాచారం, భద్రతండా ప్రాంతాలకు ఉపయోగపడే మరో బీటీ రహదారిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడం, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలోనే రామలీలా విజయోత్సవం

**21న ఆలయంలో స్వామివారికి శమీ పూజ..**

**సాయంత్రం 6 గంటలకు జమ్మి మండపంలో రామలీల**

**ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో మారిన ఉత్సవ నిర్వహణ విధానం**

**భద్రాచలం కల్చరర్, అక్టోబరు 18(ప్రభాతవార్త):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 21న నిర్వహించనున్న రామలీలా మహోత్సవం (విజయోత్సవం) నిర్వహణలో మార్పులు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. దామోదర్‌రావు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పశ్చిమ రాజగోపురం నుంచి దిగువకు వెళ్లే మార్గంలో పిల్లర్ల నిర్మాణ పనులు, ఎత్తుపల్లాలు ఉండటంతో స్వామివారిని తిరువీధి సేవకు తీసుకెళ్లేందుకు అనువైన పరిస్థితులు లేవని వివరించారు. వైదిక సిబ్బంది సూచనల మేరకు ఈ నెల 21న ఉదయం నిర్వహించాల్సిన కల్యాణం,



పట్టాభిషేక మహోత్సవాలను ఆలయంలోనే నిర్వహించను న్నారు.

సాయంత్రం జమ్మి కొమ్మను ఆలయానికి తీసుకువచ్చి నిర్ణీత విజయ ముహూర్తంలో స్వామివారికి శమీ పూజతో కూడిన విజయోత్సవాన్ని ఆలయంలోనే జరుపుతారు. అనంతరం స్వామివారి ప్రతినిధిగా పాదుకలు, రామజ్యోతిని వేదఘోష, మంగళవాయిద్యాలు, కోలాటాల నడుమ సంప్రదాయబద్ధంగా జమ్మి మండపానికి తీసుకువెళ్తారు.

అక్కడ ఈ నెల 21న సాయంత్రం 6 గంటలకు రామలీలా ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. భక్తులు ఈ మార్పులను గమనించి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని దేవస్థానం అధికారులు కోరారు.

# బతుకమ్మ సంబరాలకు పోలీసు భరోసా

**ఆడపడుచుల భద్రతకు పెద్దపీట..**

**ఆకతాయిలపై ప్రత్యేక నిఘా**

**మహిళలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు**

**డిఎస్పి యు.వెంకన్న బాబు**



**ఇల్లందు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా, ఆనందోత్సాహాల మధ్య సాగేందుకు ఇల్లందు పోలీసు శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. పండుగలో పాల్గొనే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా పోలీసులు అప్రమత్తమయ్యారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు డీఎస్పీ వెంకన్నబాబు తెలిపారు. ఎస్‌హెచ్‌ఓ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలోనూ వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టారు.సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనే నేపథ్యంలో వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతాలు, మహిళలు రాకపోకలు సాగించే మార్గాల్లో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. పండుగ వాతావరణానికి విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రవర్తించినా, మహిళలను వేధింపులకు గురిచేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పండుగ సంబరాల ముసుగులో ఆకతాయిలు చేసే అసభ్యకర చేష్టలను ఉపేక్షించేది లేదని డీఎస్పీ వెంకన్నబాబు స్పష్టం చేశారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వేధింపులకు పాల్పడటం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్‌హెచ్‌ఓ తాటిపాముల సురేష్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్న పోలీసు అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పండుగలో పాల్గొనాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# సర్ రద్దు చేయాలి.. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి!




**ఈ నెల 23న దేశవ్యాప్త మహా ఉద్యమం**

**తొలగించిన 13 కోట్ల ఓట్లను తిరిగి చేర్చాలి: బి. వెంకట్**

**భద్రాచలం, అక్టోబర్ 18(ప్రభాత వార్త):**

దేశవ్యాప్తంగా ఓటు హక్కు పరిరక్షణ కోసం ఈ నెల 23న మహా ఉద్యమం చేపట్టనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ప్రకటించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం భద్రాచలంలోని చందర్రావు భవనంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని వెంకట్ కోరారు. మైనార్టీ, దళిత, గిరిజన, పేద వర్గాల ఓట్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పాత్రపై సుప్రీంకోర్టు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య శక్తులను కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని వ్యవసాయ కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రసంగాలకే ప్రజాప్రతినిధులు పరిమితమవుతున్నారని అన్నారు. ఓటు హక్కు పరిరక్షణతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బి. నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు బండారు శరత్‌బాబు, పట్టణ కార్యదర్శివర్గ సభ్యురాలు డి. సీతాలక్ష్మి, బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం వర్చువల్ శంకుస్థాపన.. ఏడాదైనా పునాదులకే

**రూ 2 కోట్ల కాకర్ల 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ఖి నిర్మాణంలో తీవ్ర జాప్యం**

**విద్యుత్ శాఖ నిర్మాణ విభాగం నిర్లక్ష్యం ఎందుకు**

**లోవోల్టేజీతో రైతుల అవస్థలు**

**బోర్లపైనే ఆధారపడిన వ్యవసాయం**

**పనులు వేగవంతం చేయాలని ప్రజలు డిమాండ్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 18:**

ఘనంగా శంకుస్థాపన.. ఆర్భాటంగా ప్రకటన.. కానీ నిర్మాణంలో మాత్రం అడుగు ముందుకు పడటం లేదు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన మండల పరిధిలోని కాకర్ల నూతన 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం ఏడాది కావస్తున్నా పునాదులకే పరిమితమైంది. సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ సబ్‌స్టేషన్ పనుల్లో ఇప్పటివరకు పునాదులు, వాటిపై మూడు వరుసల మేర ప్రహరీ గోడ నిర్మాణం మాత్రమే కనిపిస్తుండటంతో స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**వర్చువల్‌గా శంకుస్థాపన.. నెమ్మదించిన నిర్మాణం**

2025 నవంబర్ 23న వైరాలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వర్చువల్‌గా జూలూరుపాడు మండలం కాకర్లలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కాకర్లతో పాటు దుబ్బతండా, గురవాగుతండా, గోపాతండా, మాచినేనినపేట, అనంతారం, శంబునిగూడెం, మొద్దులగూడెం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడే అవకాశం ఉంది. కానీ శంకుస్థాపన జరిగి ఏడాది సమీపిస్తున్నా నిర్మాణం ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడం విమర్శలకు దారితీస్తోంది.

**బోర్లే ఆధారం.. విద్యుత్తే ప్రాణాధారం**

కాకర్ల, పరిసర గ్రామాల్లో అధిక శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో సమృద్ధిగా సాగునీటి వనరులు లేకపోవడంతో రైతులు బోరుబావులపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. బోర్ల నుంచి నీటిని తోడేందుకు విద్యుత్ మోటార్లే కీలకం.

అయితే తరచూ ఏర్పడే లోవోల్టేజీ, విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా మోటార్లు సక్రమంగా పనిచేయక రైతులు పంటలకు సకాలంలో నీరందించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పంటలకు కీలకమైన సమయం లో విద్యుత్ సమస్యలు తలెత్తడంతో సాగుపై ప్రభావం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పెరిగిన ఎండలు.. పెరిగిన విద్యుత్ డిమాండ్**

వర్షాభావ పరిస్థితులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో పంటలకు సాగునీటి అవసరం మరింత పెరిగింది. దీంతో బోరుబావుల వినియోగం, విద్యుత్ మోటార్లపై ఆధారపడటం కూడా పెరిగింది. ఒకేసారి పెద్ద సంఖ్యలో వ్యవసాయ మోటార్లు పనిచేసే సమయంలో విద్యుత్ వ్యవస్థపై అదనపు భారం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపాదించిన సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

**ఏడాది కాలంగా ఇదే పరిస్థితి**

సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏడాది కావస్తున్నా పనులు పూర్తికాకపోవడం స్థానికులకు ప్రశ్నగా మారింది. పునాదులు వేసిన అనంతరం ప్రహరీ గోడ నిర్మాణం కొంతమేర చేపట్టి పనులు నిలిచిపోయినట్లు ప్రజలు చెబుతున్నారు. కీలకమైన సబ్‌స్టేషన్ నిర్మాణం, విద్యుత్ పరికరాల ఏర్పాటు, ఇతర అనుబంధ పనులు ఎప్పుడు పూర్తవుతాయన్న దానిపై స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా**

నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్



పనులను నిర్ణీత వేగంతో కొనసాగించకపోవడమే జాప్యానికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ పనుల్లో జాప్యం చేస్తే సంబంధిత అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ నిర్మాణ పనులు ముందుకు సాగకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యుత్ శాఖలోని నిర్మాణ విభాగం ఇంజినీరింగ్ అధికారులు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించి, జాప్యానికి కారణాలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

**నిర్మాణ విభాగ ఇంజినీర్ల నిర్లక్ష్యం ఎందుకు**

సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు నెలల తరబడి ముందుకు సాగకపోయినా నిర్మాణ విభాగం ఇంజినీర్లు ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ పనులను సకాలంలో పూర్తి చేయకపోతే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులు వేగవంతం చేయాల్సి ఉంటుంది. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ కాంట్రాక్టర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉంటుంది. అయినప్పటికీ ఏడాది కావస్తున్నా నిర్మాణం పునాదులకే పరిమితం కావడంపై అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**సబ్‌స్టేషన్ పూర్తయితే.. ఎన్నో గ్రామాలకు ఊరట**

కాకర్ల సబ్‌స్టేషన్ కేవలం ఒక గ్రామానికే పరిమితమైన ప్రాజెక్టు కాదు. కాకర్లతో పాటు చుట్టుపక్కల పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాను మెరుగుపరిచే కీలక మౌలిక వసతి కేంద్రంగా ఇది ఉపయోగపడే అవకాశం ఉంది. గృహ విద్యుత్ వినియోగదారులతో పాటు వ్యవసాయ రంగానికి కూడా ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా బోర్లపై ఆధారపడే రైతులకు లోవోల్టేజీ సమస్య తగ్గితే పంటలకు సకాలంలో నీరు అందించే అవకాశం ఉంటుంది.

**శంకుస్థాపనకు విలువ ఎప్పుడు**

ప్రజలకు ఉపయోగపడాల్సిన అభివృద్ధి పనులు శంకుస్థాపనలతో ఆగిపోకుండా నిర్ణీత సమయంలో పూర్తికావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. డిప్యూటీ సీఎం స్వయంగా వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టే ఏడాది కావస్తున్నా పునాదుల దశను దాటకపోవడం అధికార యంత్రాంగం పనితీరుపై చర్చకు దారితీస్తోంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కాకర్ల సబ్‌స్టేషన్ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, కాంట్రాక్టర్ పనుల పురోగతిని సమీక్షించి, మిగిలిన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కాకర్లతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మణుగూరు లయన్స్ క్లబ్‌కు ఏడు అవార్డులు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18:**

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320ఈ పరిధిలో 2025 26 సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ వేడుకల్లో మణుగూరు లయన్స్ క్లబ్ సత్తా చాటింది. వివిధ సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను మణుగూరు లయన్స్ క్లబ్‌కు మొత్తం ఏడు అవార్డులు దక్కాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఇమ్మీడియట్ పాస్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాల చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందజేశారు.



ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ (హంగర్ రిలీఫ్) కే. చంద్రమోహన్‌కు ప్రత్యేకంగా వ్యక్తిగత అవార్డు లభించింది. బాల వెలుగు పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఆదివారం మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పౌష్టికాహారంగా కోడిగుడ్లు సమకూర్చడం, అలాగే 2009 నుండి నేటి వరకు ప్రతి ఏటా జూలై 9న తన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు క్రమం తప్పకుండా స్టడీ మెటీరియల్ అందజేయడం వంటి సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించారు.

ఈ అవార్డ్స్ డే వేడుకల్లో లయన్స్ క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు దొబ్బల వెంకటప్పయ్య, పాస్ట్ జడ్పీ ముత్తశెట్టి నాగేశ్వరరావు, ఆడవళ్ల నాగేశ్వరరావు, రీజన్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ సురేష్, కముజు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెరికసింగారంలో 60 అడుగుల భారీ బతుకమ్మ

**ఏళ్లుగా సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న జూకూరి దంపతులు**

**గతేడాది 55 అడుగులు..**

**ఈ ఏడాది 60 అడుగుల బతుకమ్మ**

**భారీ బతుకమ్మ కోసం సుమారు 4 క్వింటాళ్ల పూల వినియోగం**

**కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త ) :**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో వినూత్న రీతిలో జరుపుకుంటున్నారు. గ్రామానికి చెందిన జూకూరి గోపాల్ రావు, విజయలక్ష్మి దంపతులు ఏకంగా 60 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మను పేర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. గత 25 ఏళ్లుగా బతుకమ్మ పండుగ సందర్భంగా భారీ బతుకమ్మలను పేర్చడం ఈ దంపతులు ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రత్యేకత చాటుకునేలా భారీ బతుకమ్మలను రూపొందిస్తున్న వీరు, గత ఏడాది 55 అడుగుల ఎత్తైన బతుకమ్మను పేర్చగా, ఈ



ఏడాది మరో ఐదు అడుగులు పెంచి 60 అడుగుల ఎత్తులో తీర్చిదిద్దారు. ఈ భారీ బతుకమ్మను రూపొందించేందుకు సుమారు నాలుగు క్వింటాళ్ల పూలను సేకరించి వినియోగించినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. వివిధ రంగుల పూలతో అందంగా పేర్చిన ఈ బతుకమ్మ పండుగ శోభను మరింత పెంచుతోంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పేలా జూకూరి దంపతులు పాతికేళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఏటా భారీ బతుకమ్మను పేర్చుతూ తెలంగాణ సంస్కృతిని, పండుగ ప్రాధాన్యతను భావితరాలకు పరిచయం చేసేందుకు తమవంతు కృషి చేస్తున్నారు. పాతికేళ్ల ఆనవాయితీ.. నాలుగు క్వింటాళ్ల పూలతో 60 అడుగుల భారీ బతుకమ్మ.. పెరికసింగారం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



# అత్యంత వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి ఆరాధనకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మణుగూరు ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆదివారం పి.వి. కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా జీఎం రామచందర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళల భక్తి భావానికి, సృజనాత్మకతకు మరియు ఐకమత్యానికి నిదర్శనమని తెలిపారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఇటువంటి వేడుకలు ఉద్యోగ కుటుంబాల మధ్య ఆత్మీయతను పెంపొందిస్తాయని అన్నారు.



ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతిబింబమని తెలిపారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో రంగురంగుల పూల బతుకమ్మలతో పాల్గొని పాటలు, ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేయనున్నారు.

ఈ వేడుకల్లో మణుగూరు డీఎస్పీ రవీంద్ర రెడ్డి, పాల్వంచ డీఎస్పీ సతీష్, సీఐ పి. నాగబాబు, ఎస్ఓటూ జీఎం డి. వెంకట రామారావు, ఏజెంట్ జె. వేణు మాధవ్, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, పీఓ ఈ. శ్రీనివాస్, కార్మిక సంఘాల ప్రతినిధులు వై. రాంగోపాల్, వి. కృష్ణం రాజు, వి. మదన్ నాయక్, సేవా సభ్యులు, అధికారులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# మహిళా కాంట్రాక్టు కార్మికులకు చీరలు పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబరు 18:**

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) సివిల్ సర్కిల్2 లో ఆదివారం నిర్వహించిన శ్రీ దుర్గాదేవి పూజా కార్యక్రమంలో 1535 కార్మిక సంఘం రీజనల్ వైస్ ప్రెసిడెంట్ కొత్త జాన్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దసరా పండుగను పురస్కరించుకుని ఆ సర్కిల్‌లో పనిచేస్తున్న 25 మంది మహిళా కాంట్రాక్టు కార్మికులకు ఆయన ఉచితంగా చీరలు, జాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సివిల్ సర్కిల్ 1 ఎస్ఈ రాంప్రసాద్ దంపతులు మహిళలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ రాంప్రసాద్ మాట్లాడుతూ.. పండుగ వేళ కాంట్రాక్టు మహిళా కార్మికులకు దుస్తులు అందించడం అభినందనీయమని, జాన్ రెడ్డి దాతృత్వం ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాసుతో పాటు పలువురు కర్మాగార ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఓటర్ల నమోదును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18:**

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం మణుగూరు పట్టణంలోని శేషగిరినగర్‌లో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, తానే స్వయంగా పలువురు పట్టభద్రుల ఓట్లను నమోదు చేశారు. అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓట్లను నమోదు చేసుకోవాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు నమోదు ప్రక్రియలో చురుగ్గా పాల్గొని ఓటర్లకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరువు మండలాల జాబితాలో ఏన్కూర్, కొణిజర్ల, వైరా మండలాలను చేర్చాలి

**వైరా నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి**

**కారేపల్లి, కామేపల్లి మండలాలకు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించాలి.**

**ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ పక్షపాతాన్ని విడనాడాలి**




వైరా, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జిల్లా అధికార యంత్రాంగం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఏన్కూరు, కొణిజర్ల, వైరా మండలాలను చేర్చాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, రైతులు, పేదల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శనివారం వైరాలోని సీపీఐ(ఎం) డివిజన్ కార్యాలయం బోడేపూడి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భూక్యా వీరభద్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, సిపిఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెనుకబడిన ఏజెన్సీ మండలమైన ఏన్కూరుతో పాటు కొణిజర్ల, వైరా మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చి, రైతులకు నష్టపరిహారం, ఇతర కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. వైరా నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన ప్రాంతాలకు సాగునీరు అందించకపోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యాలు కల్పించినప్పుడే వ్యవసాయం అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఏన్కూర్ మండలం మూలపోచారం పంచాయతీ పరిధిలో పోడు భూముల పై హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలు వెంటనే ప్రభుత్వం మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ పక్షపాతాన్ని విడనాడాలనిపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అధికార పార్టీ రాజకీయ పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తోందని వారు విమర్శించారు. అర్హులైన పేదలందరికీ ఎలాంటి రాజకీయ వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి, ఇళ్లులేని నిరుపేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏన్కూరు మండలంలో ఆదివారం అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు సంబంధిత మంత్రులు వైరా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కూడా అవసరమైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కరువు సమస్య పరిష్కారం, సాగునీటి సౌకర్యాల కల్పన, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో పారదర్శకత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు.

# ముచ్చర్ల గ్రామం లో సిరిపురపు కుటుంబ ఆత్మీయ సమ్మేళనం

**సంతోషంతో ఒకే చోటకు చేరిన 192 మంది రక్త బంధువులు**

కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన సిరిపురపు చిన్న భద్రయ్య లక్ష్మమ్మ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ముచ్చర్ల గ్రామం లోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో వైభవంగా ఆదివారం నిర్వహించారు. స్వర్గస్థులైన చిన్న భద్రయ్య లక్ష్మమ్మ చిత్రపటాలకు రక్తసంబంధికులు ఘనంగా నివాళులు అర్పించారు. చిన్న భద్రయ్య లక్ష్మమ్మ కు ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు



ఉండగా వీరందరూ సంతానం 192 మంది ఉండడంతో రక్త సంబంధీకులు అంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. ఒకరి కుటుంబ మంచి చెడులను మరొకరు పంచుకుంటు ఆనందం వ్యక్తం చేసుకున్నారు. దీంతో వారి కుటుంబాల్లో పండగ వాతావరణం చోటు చేసుకుంది. అనంతరం కుటుంబ సభ్యులంతా కలిసి బతుకమ్మ ఆటలు ఆడారు. పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సమయం గడిపారు. ఈ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం చూసిన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సిరిపురపు కిషోర్, మాధవరావు, రవికుమార్, పుల్లయ్య, శ్రీనివాసరావు, చంద్ర వెంకటేశ్వర్లు, గుండ పిన్ని పుల్లారావు, కొప్పుల అప్పారావు, శ్రీనివాసరావు, మోతుకూరి విజయలక్ష్మి, పొన్నెకంటి సత్యనారాయణ, బొల్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ గ్రామం లో ఘనంగా బతుక మ్మఉత్సవాలు

తిరుమలాయపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 18

తిరుమలాయపాలెం మండ లపరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో గ్రామ సర్పంచ్ నల్లమల్ల కీర్తి, నీరన్ కుమార్ ఆధ్వర్యంలో ఆ గ్రామ పాలక వర్గం, గ్రామ పెద్దల సహకారంతో బతుక మ్మఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగా ణఆడపడుచు లఆత్మగౌరవానికి, ప్రకృతితో మమేకమై నజీవ ననంస్క ృతికి ప్రతీకగా నిలిచే బతుక మ్మపండుగ గ్రామంలో పండు గసందడి నెలకొంది. బతుక మ్మవేడుకల్లో భాగంగా తీరొక్క పూలతో బతుకమ్మును మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివి ధరకా లరంగురంగు లపూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, తెలంగా ణపల్లె సంస్క ృతి,



సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంప్రదా యవస్త్రధారణలో మహిళలు ఉత్సా హంగా పాల్గొన్నారు. అనంతరం గ్రా మసమీపంలోని చెరువుగట్టు వ ద్ద బతుకమ్మ లచుట్టూ చేరి, సంప్రదా యబతుక మ్మ పాటలు పాడుతూ కోలాటాలు, ఆటపాటలతో సందడి చేశారు. మహిళ కృపులతో పేర్చి నబతుకమ్మలు, తీరొ లగొంతు లనుంచి వినిపించి నజానప దగీతాలు, గౌరమ్మను కీర్తిస్తూ సాగి నపాటలు పల్లె వాతావరణానికి ప్రత్యే కశోభను తీసుకొచ్చాయి. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, మా కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ తెలంగా ణఆడపడుచు లసంప్రదాయానికి ఈ వేడుకలు అద్దం పట్టాయి. తెలంగా ణఅస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బతుక మ్మపండుగను తరతరాలుగా కొనసాగిస్తు న్నమహిళలు, త మసంస్క ృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామంలో బతుక మ్మసంబరాలు పండు గవాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో గ్రామం లోని ఆడపడుచులు చిన్నలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మంగపేటలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

మంగపేట , ప్రభాతవార్త:

గత వారం రోజులు గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయంలో, కమలాపురం లోని రామాలయం లో, బంగారు మైసమ్మ గుడి ఆవరణలో, భోరునర్సా పురం లోని రామాలయంలో, రాజుపేట తదితర గ్రామాల్లో దుర్గా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారిని లక్ష్మీ దేవి అలంకారంలో సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన మిచ్చారు. పూలమాలలు, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని విశేషంగా అలంకరించడంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## దసరా వేడుకల్లో స్థానిక కళాకారులకు మొండిచేయి

## ఏళ్లనాటి సంప్రదాయానికి స్వస్తి పలకడంపై

## కౌన్సిలర్ సారయ్య ఆవేదన

ఇల్లందు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



ఇల్లందు పట్టణంలో దసరా ఉత్సవాల్లో స్థానిక నృత్య కళాకారులకు అవకాశం కల్పించకపోవడం విచారకరమని 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా దసరా వేడుకల్లో స్థానిక కళాకారులు ప్రదర్శనలు ఇవ్వడం సంప్రదాయంగా వస్తోందని, ఈసారి వారికి అవకాశం కల్పించకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. స్థానిక కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉత్సవ నిర్వాహకులపై ఉందన్నారు. స్థానికంగా ప్రతిభావంతులైన కళాకారులకు పండుగ వేడుకల్లో ప్రదర్శనలు ఇచ్చే అవకాశం కల్పించాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, కమిషనర్ సందీప్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ స్థానిక నృత్య కళాకారులకు న్యాయం చేయాలని దండు సారయ్య కోరారు.

## పి ఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గంలో కామేపల్లి మండల ఉపాధ్యాయులకు ప్రముఖ స్థానం

కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :





పి ఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గంలో కామేపల్లి మండల ఉపాధ్యాయులకు ప్రముఖ స్థానం దక్కింది. కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న లకావత్ బాలాజీ (ఫిజికల్ సైన్స్ ) రాష్ట్ర ఉ పాధ్యక్షులుగా రెండవసారి ఎన్నికయ్యారు. నిరంతరం సంఘ అభివృద్ధికి కృషి చేయడం, మండల, జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి అన్ని వేళలా అందుబాటులో ఉండే బాలాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నిక కావడం జరిగింది. అదే విధంగా జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా కొత్త లింగాల ప్రభుత్వ ప్రాథమికో న్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి. మాలిక ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాలాజీ, జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా మాలిక ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా వారికి కామేపల్లి మండల శాఖ తరపున మండల అధ్యక్షులు పి. రాములు, మండల ప్రధాన కార్యదర్శి టి. వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలో విజయ వంతంగా సాగుతూ ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారానికి, మహిళా ఉపాధ్యాయుల హక్కుల సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి. రాములు, ప్రధాన కార్యదర్శి టి. వెంకన్న, మండల అసోసియేట్ అధ్యక్షులు ఎం. మురళీధర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు జైబా, మండల ఉపాధ్యక్షు లు సత్యనారాయణ, కార్యదర్శులు పవన్, మున్నా, మాధవి, గంగ, ఇందిరా తదితరులు పాల్గొని వారిని అభినంది చి శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యోరి యానయ్యకు ఘన సన్మానం

మంగపేట అక్టోబర్18, ప్రభాతవార్త:

ప్రజలకు అందుబాటులో ఉంటూ.. క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి.. శ్రీ భద్రాచల సీతారామ చంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్ బాబు కోరారు. మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులుగా నియమితులైన అయ్యోరి యానయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూజారి సురేందర్ బాబు మాట్లాడుతూ.. అయ్యోరి యానయ్య రాజకీయంగా అంచెలంచెలుగా ఎదుగుతూ, ప్రజల ఆదరాభిమానాలను పొందే బలమైన నాయకుడిగా ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# మల్లారంలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

## కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించిన చిన్నారి

## తెలంగాణ సంస్కృతికి పెద్దపీట





**దమ్మపేట రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో శ్రీ సాయికృష్ణ ధార్మిక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రకృతి వ్యవసాయం, గోసంరక్షణను పరమావధిగా భావిస్తూ శ్రీకృష్ణ గోశాలను నిర్వహిస్తున్న కౌత ఉమామహేశ్వరరావు ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు బతుకమ్మ పూల అలంకరణలు, కోలాట ప్రదర్శనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు భక్తులను, గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కూచిపూడి నృత్యంతో చిన్నారి ప్రతిభాపాటవంశనివారం రాత్రి హైదరాబాద్‌కు చెందిన చిన్నారి కూచిపూడి నృత్య కళాకారిణి చిరంజీవి దృశ్య ప్రదర్శించిన నృత్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కౌత ఉమామహేశ్వరరావు ఆహ్వానం మేరకు చిన్నారి తన తల్లిదండ్రులతో కలిసి మల్లారం గ్రామానికి వచ్చి నృత్య ప్రదర్శన ఇచ్చింది. చిన్నారి ప్రతిభను చూసి గ్రామస్తులు, కోలాట బృంద సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారి తాత ప్రభాకర్‌రావు గతంలో దమ్మపేట మండల కేంద్రంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి సినీ నటుడు డీజే టిల్లు తల్లిదండ్రులు హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భావితరాలకు తెలంగాణ సంస్కృతి పరిచయంఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా తెలంగాణ కళలు, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తున్న కౌత ఉమామహేశ్వరరావును పలువురు అభినందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం, గోసంరక్షణ తో పాటు ధార్మిక, సంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న ఆయన నిర్వహిస్తున్న ఉత్సవాల పట్ల గ్రామస్తులు భక్తులు హర్షణ వ్యక్తం చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అశ్వారావుపేట అదనపు ఎస్ఐ దేవ్ సింగ్



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18,ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్ఐ దేవసింగ్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఓటీపీ మోసాలు, నకిలీ లింకులు, యూపీఐ లావాదేవీల మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరితోనూ ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర రహస్య సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, ఆన్‌లైన్‌లో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లు, బహుమతుల సందేశాలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ జాగ్రత్తలను తెలియజేయాలని సూచించారు.

# అమ్మవారిని దర్శించుకున్న మెచ్చా



**దమ్మపేట, అక్టోబర్ 18,ప్రభాతవార్త**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దమ్మపేట మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీఎం ఎల్ ఏ, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సోమవారం సందర్శించారు. దారా మల్లికార్జున రావు కాంప్లెక్స్, గాంధీ బొమ్మ సెంటర్, బంజారా కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దారా కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని మెచ్చా ప్రారంభించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం ఆయా మండపాల కమిటీ సభ్యులు మెచ్చాని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దారా మల్లికార్జున రావు, దారా యుగంధర్, దారా రాము, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు .

# పోయి రావమ్మ..సద్దుల బతుకమ్మ.





**ఏన్కూరు,అక్టోబర్ 18, ప్రభాత వార్త**

:ప్రపంచంలో దేవతలందరినీ పూలతో పూజిస్తే..పూలనే దేవతలుగా భావించి మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బతుకమ్మ. భూమికి నీటికి ప్రకృతికి మహిళలకు తెలంగాణ ప్రాంతంలో అత్యంత ప్రాముఖ్యతని ఇస్తారు. హిందువులకు ఎన్ని పండుగలు ఉన్నా..బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకత ఉంది..ప్రకృతికి మహిళలకు గౌరవం ఇచ్చే పండుగగా బతుకమ్మను చూస్తాము..మహిళలు తమ కుటుంబాన్ని..మాంగల్యాన్ని చల్లగా చూడాలని గౌరీ దేవిని తొమ్మిది రోజులు పాటు పూజించే ఒక పవిత్రమైన సందర్భం బతుకమ్మ.మండల వ్యాప్తంగా శ్రీ విజయ దుర్గ శరణవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన ఏనుకూరులోని శ్రీ సీ తారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో..డాక్టర్ నరసయ్య హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో..చెరువు కట్ట బజార్ లోని దక్షిణ ముఖ భక్తాంజనేయ స్వామి ప్రాంగణంలో..శ్రీ విజయదుర్గా మాత అమ్మవారి శరణవ రాత్రి ఉత్సవంలో భాగంగా..తొమ్మిది రోజులు పాటు మహిళలు..యువతులు.. ఆటపాటలతో కోలాట నృత్యాలతో నిర్వ హించిన బతుకమ్మ వేడుకలు ఆదివారం అర్ధరాత్రి సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేశారు.చివరి రోజు ఉదయం నుంచి మహిళలు తమ ఇండ్లలో రంగు రంగుల పూలతో వారు బతుకమ్మలను సుందరంగా అలంకరించడానికి పో టీలు పడ్డారు.ఒక పళ్లెంలో గుమ్మడి ఆకును పేర్చి..ఆ తర్వాత తంగేడు పూలను పళ్లెంలో గుండ్రంగా పేచ్చారు.తా మర..గడ్డిపూలు..కట్ల పూలు.. గోరింటా.. మందారం..చేమంతి.. బంతిపూలు.. మల్లెపూలు..గులాబి..బీర..కలువ .. నందివర్ధనం..అడవి చామంతి..కల్వ గన్నేరు తదితర పూలతో అలంకరించి ఆ తరువాత గోపురం మాత్రం పసుపు తో తయారుచేసిన గౌరమ్మగా..గుమ్మడి పువ్వులో..తమలపాకులో పసుపు ముద్దను ఉంచారు.తరువాత పసుపు ముద్దకు కుంకుమ బొట్టు పెట్టి.. ఊదీ బస్తి వెలిగించడంతో పాటు నూనె దీపాలను వెలిగించారు.రంగురంగుల పూ లతో బతుకమ్మలను సుందరంగా మహిళలు అలంకరించారు. ఏన్కూరు గ్రామంలోని..చెరువు బజార్ లోని బొడ్రా యి దగ్గర నుంచి మేళ తాళాలతో.. కోలాట నృత్యాలతో మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని ఊరేగింపుగా రామా లయం ప్రాంగణం వద్దకు తీసుకొచ్చారు.అనంతరం అమ్మవారి ప్రాంగణంలో బతుకమ్మలను ఒక దగ్గర పెట్టి..బతుక మ్మల చుట్టూ చేరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని..బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో..బంగారు గౌరమ్మ ఉ య్యాలో.. పాడి పంటలు చల్లగుండ ఉయ్యాలో..చల్లంగా చూడమ్మా బతుకమ్మ అంటూ..కలవారి కోడలు ఉయ్యాలో..కలికి కామాక్షి ఉయ్యాలో..కదుగుచేన్నది పప్పు ఉయ్యాలో..కడపలో బోసి ఉయ్యాలో..అప్పుడే వచ్చాను ఉ య్యాలో..ఆమె పెద్దన్న ఉయ్యాలో..కాళ్లకు నీలిచ్చి ఉయ్యాలో..అంటూ తెలంగాణ జానపద పాటలతో ఆలపిస్తూ మహిళలు..యువతులు..చిన్నారులు..సందడి చేశారు.




## శ్రీ గాయత్రి ఆశ్రమంలో వైభవంగా దుర్గా అష్టమి వేడుకలు

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త :(**



శ్రీ గాయత్రి ఆశ్రమంలో దుర్గా అష్టమి సందర్భంగా ఆదివారం శ్రీ దుర్గాదేవి అలంకరణతో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని చరణ పాదుకలకు భక్తులు జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అంగప్రదక్షిణలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ (అన్న అమృత సేవ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పురాతన దేవాలయాల పూర్వ వైభవానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



దమ్మపేట మండలం గుర్వాయిగూడెం పెద్దగొల్లగూడెం చిన్నగొల్లగూడెం గ్రామాల సమీపంలో దుర్గంగట్టు మీద కాకతీయుల కాలం నాటి పురాతన దేవాలయాల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ..జారె ఆదినారాయణ.. తెలిపారు రెండవ ప్రతాపరుద్రుడి కాలంలో కాకతీయ సామ్రాజ్యంతో అనుబంధం కలిగిన చారిత్రక నేపథ్యం ఉన్న శంకరగిరి దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం వనదేవత కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయాలు ఎంతో ప్రాచీనమైనవని పేర్కొన్నారు. కాలక్రమేణా ఆదరణ తగ్గినప్పటికీ పరిసర గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఈ దేవాలయాల ఉనికిని కాపాడుతూ వస్తుండటం అభినందనీయమన్నారు. పురాతన దేవాలయాలు మన చరిత్రకు సంస్కృతికి ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకలని వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఇన్నేళ్లుగా దేవాలయాలను పరిరక్షిస్తున్న భక్తులకు స్థానిక గ్రామాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యేగా తన బాధ్యతను నిర్వర్తిస్తూ ఈ పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సహకారంతో దేవాలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కృషి చేసి ఈ చారిత్రక ఆలయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పెద్దలు భక్తులతో కలసి ఈ దేవాలయాలను సందర్శించారు. పూజ కార్యక్రమాలు చేపట్టి దేవాలయాల అభివృద్ధి కోసం దైవ సంకల్పం అందించాలని ప్రార్థించారు అనంతరం దేవాలయాల పరిసరాలను శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో గుర్వాయిగూడెం సర్పంచ్ కటేష్, మచ్చల నాగరాజు పాల్గొన్నారు.

# వైరా సమగ్ర అభివృద్ధి పనులపై అధికారులతో భట్టి సమీక్ష

**వైరా టౌన్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త)**

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైరా నియోజకవర్గం, వైరా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన పలు కీలక అభివృద్ధి పనులపై చర్చించి, వాటి పురోగతి, కార్యాచరణ ప్రణాళికలపై అధికారులతో సమీక్షించారు. ప్రధానంగా వైరా రింగ్ రోడ్ సెంటర్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, మండల ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ కార్యాలయాల



సముదాయం ఏర్పాటు, వైరా రిజర్వాయర్ టూరిజం అభివృద్ధి వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులపై చర్చించారు. అలాగే వైరా–తల్లాడ వయా రిజర్వాయర్ రెడ్డిగూడెం మీదగా రహదారిని రెండు వరుసల రహదారిగా అభివృద్ధి చేయడం, వైరా మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్షించారు. వైరా ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, ఆధునిక వాణిజ్య వసతులు, పర్యాటక అభివృద్ధి, మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ టి.ఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# షిరిడి సాయిబాబా మందిరంలో మహా చండీ హోమం హోమం

**వైరా టౌన్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త)**

వైరా లోని సాయి నగర్ లో ఉన్న శిరిడి సాయిబాబా మందిరంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వీజ శుద్ధ అష్టమి శ్రీ మహా చండీ దేవి అవతారం రోజున సాయి మందిరంలో చండీ హోమం, మందిర కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి ఎనిమిదో రోజున ఆదివారం కనకదుర్గమ్మ శ్రీ మహా చండీ దేవిగా భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకులు బ్రహ్మశ్రీ శ్రీరంగుబట్ల రాజశేఖర్ శర్మ చండీ హోమం విశిష్టతను భక్తులకు వివరించారు. దేవతల కారిసిద్ధి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం మహాలక్ష్మి మహాకాళి మహా సరస్వతి త్రిశక్తి స్వరూపునిగా శ్రీ మహా చండీ అమ్మవారు ఉద్భవించిందని. శ్రీ చండీ అమ్మవారితో అనేకమంది దేవతలు కొలువై ఉంటారని వివరించారు. శ్రీ మహా చండీ అనుగ్రహం వల్ల



కీర్తి సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారడం ఈ కోరికలైతే ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమేలభిస్తాయని భక్తులకు వివరించారు. హిందూ సాంప్రదాయాల్లో చండీ హోమం కు విశేష ప్రాధాన్యత ఉందని భారతదేశం అంతటా వేరు వేరు సమయాల్లో ముఖ్యంగా నవరాత్రి సమయంలో ఎక్కువగా నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ హోమం జరిపేటప్పుడు దుర్గా సప్తశ తి లోను మంత్రాలు వల్లిస్తారని దీని తర్వాత సవాక్షరి మంత్రం కుమారపూజ సుహాసిని పూజలు చేయడం పరిపాటిగా వస్తుందని వివరించారు. ఎవరైతే ఈ చండీ హోమంలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో హోమం నిర్వహిస్తారో వారు కోరుకున్న కోరికలు కుటుంబసౌఖ్యం అమ్మవారి దీవెనలు ఎల్లకాలం వారికి కలగ చేస్తారని ఈ సందర్భంగా అర్చకులు రాజశేఖర్ శర్మ భక్తులకు వివరించారు. అనంతరం హోమంలో పాల్గొన్న జంటలు గోపూజలు నిర్వహించారు. సాయి మందిరంలో జరిగిన మహా చండీ హోమంలో 20 జంటలు పాల్గొని హోమం నిర్వహించారు. అనంతరం మందిర కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ పొదపాటి నాగేశ్వరరావు, తల్లపరెడ్డి గోపాల కృష్ణారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వరరావు, మాదినేని సునీత దుర్గ ప్రసాద్, మిద్దె చిన్న సుబ్బారావు, వెంకటరమణ లగడపాటి బోస్ దంపతులు అర్చకులు రాజశేఖర్ శర్మను ఆప్యాయంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదుల స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటా : మల్లు భట్టి



**వైరా టౌన్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త)**

వైరా నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వైరా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కని. వైరా ఆర్యవైశ్య ప్రముఖులు రంగా జనార్దన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్ మరియు వారి బృందం మల్లు భట్టి విక్రమార్కని కలిసి వైరాలో ఆర్యవైశ్యుల కుల దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని నిర్మించాలని కోరుతూ ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొని రావడమైనది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఆర్యవైశ్యులు యొక్క న్యాయమైన కోరికలను మరియు అమ్మవారి ఆలయ నిర్మాణాన్ని పరిశీలిస్తానని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జ్ ఆత్మకూరి శేషగిరిరావు, ఆర్యవైశ్య ప్రముఖులు మిట్టపల్లి శ్రీనివాసరావు, రాయల నాగేశ్వరరావు, మైలవరపు శ్రీనివాసరావు, తాటికొండ రాము, మిట్టపల్లి భాస్కర్, అనుమోలు శ్రీనివాసరావు, మొరిశెట్టి జనార్ధన్, చేగోసి కొండ తదితరులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.

## పంచాయతీలలో పొదుపు పాటిద్దాం
## నీరు, విద్యుత్ వాడకంపై చైతన్యం చేయాలి

**కారేపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ఎల్ నీ నో ప్రభావం తీవ్రతరం దృష్ట్యా అన్ని గ్రామ పంచాయతీ లలో పొదుపు చర్యలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్ కోరారు. తక్కువ వర్షపాతం నమోదైన పరిస్థితిలో పంచాయతీ పరిధిలోని ప్రజలకు నీటిని పొదుపుగా వాడాలని, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకునే విధంగా ప్రజలందరినీ చైతన్యం చేయాలన్నారు. నీటి పంపులను హౌస్ లు నిండంగానే బంద్ చేసే విధంగా సిబ్బంది ని ఆదేశాలతో పాటు తగు సూచనలు చేయాలని కోరారు. వేడి వాతావరణ పరిస్థితులలో విద్యుత్ వాడకం పెరిగిందన్నారు. అవసరం లేని సమయాల్లో వీధి లైట్లు బంద్ చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులను కూడా ఎల్ నీనో ప్రభావాన్ని తెలియజేసి ఆరు తడి పంటలు వేసే విధంగా చైతన్యం చేయాలని సూచించారు. ప్రభుత్వం సూచిస్తున్న పోదుపు చర్యలు గ్రామ పంచాయతీ లలో అమలుచేయాలని కోరారు.

## చేయూత పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి

**కారేపల్లి, అక్టోబర్ 18: ప్రభాతవార్త**

చేయూత పథకం కింద అర్హులుగా గుర్తించిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరపాలని సిపి ఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయలేదని విమర్శించారు. అనేక పర్యాలు దరఖాస్తులు స్వీకరించి, సర్వేలు నిర్వహించి, అర్హులను గుర్తించినప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా వాయిదా వేస్తున్నారని అన్నారు. ( ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లను వెంటనే మంజూరు చేసి, లబ్ధిదారులుగా ఎంపికైన వారికి పెన్షన్ డబ్బులు విడుదల చేసి లబ్ధిదారులకు చేయూత అందించాలని, ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం, భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరంకు రూ., 12,000 మహిళలకు నెలకు రూ.,2500 విడుదల చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

## వైరా మండలానికి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలి
## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రైతుల వినతి



**ప్రభాతవార్త, వైరా, అక్టోబర్ 18:**

వైరా మండలంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ం వైరా మున్సిపాలిటీ ఏడో వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ఆధ్వర్యంలో రైతు పైడిపల్లి శ్రీను, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను వైరాలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. బోనకల్లు మండలంలో వ్యవసాయానికి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసిన విధంగానే వైరా మండలంలోనూ ఈ సదుపాయాన్ని కల్పించాలని రైతులు కోరారు. సోలార్ పంపుసెట్ల ఏర్పాటుతో రైతులకు సాగునీటి అవసరాలు తీర్చు కోవడంలో తోడ్పాటు లభిస్తుందని, వ్యవసాయ రంగం అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందుతుందన్నారు. మండల రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సోలార్ పంపుసెట్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చెరుకూరి శ్రీను, సరిపూడి కోటేశ్వరరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో మహా అన్నదానం

**కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

కామేపల్లి ఎంపీ సెంటర్ లో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు మహా అన్నప్ర సాదాన్ని స్వీకరించారు. అవధూతేంద్ర భక్తమండ లి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,మహంకాళి రామ నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగు బండి హనుమంతరావు, కేశగాని నాగయ్య,కోటగిరి రాము,తోట రాము,గాదె సత్యనారాయణ, మోసం యుగంధర్,డాక్టర్ పూజల శివకృష్ణ,సతీష్,స్వర్ణ కుమార్,సాయి కుమార్, సందీప్ కుమార్,గోవర్ధన్, అజ్మీర రమేష్, భక్తులు, గ్రామస్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేరుపల్లిలో ధన రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**కారేపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్తి**



సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ధన రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కరెన్సీ నోట్లు నాణాలతో అమ్మవారిని తరించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ ఆడిన
## ఆడపడుచులకీ చీరలు పంపిణీ

**కారేపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా గేట్ కారేపల్లి గ్రామంలో బతుకమ్మ ఆడిన ఆడపడుచులందరికీ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామంలో బతుకమ్మ ఆటాడిన మహిళలకు చీరలను తిరుమల్ రావు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్న ఆడపడుచులకు చీరలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కందుల సామేలు, కాంగ్రెస్ నాయకులు చెరుకూరి రామారావు, వరికొల్లు వీరభద్రం, షేక్ హాజిమియా, చెరుకూరి కృష్ణమూర్తి , నూకల మోహనరావు , కంటగాని లింగయ్య , సాయిన్నీ బసవయ్య ,సపావత్ అప్పయ్య , వీరయ్య , సామినేని తిరుపతిరావు, కాకటి పృథ్వీ, కంటగాని కిషోర్ , మర్రి సాయి, చందనురి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ



కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ బతుకమ్మ, దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉత్సవాల నిర్వహణ కోసం శాంతినగర్ బతుకమ్మ కమిటీ మహిళలకు 40 చీరలు కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన బతుకమ్మ, దసరా పండుగలను మహిళలంతా సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ సాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ, భాగం నీరజా ప్రభాకర్ చౌదరి మాజీ ఏఎంసి చైర్మన్, ఏనుగు సత్యంబాబు, ఆళ్లకుంట నరసింహారావు శీలంకృష్ణారెడ్డి, పాపబత్తిని నగేష్, (సేవాదళ్ అధ్యక్షులు ), పెద్ద బోయిన శ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఖమ్మంపాటి రాధా వీరస్వామి, గుండ్ల పుల్లారావు, భాస్కర్ రెడ్డి , తురాబ్ అలీ (మైనార్టీ నాయకుడు), బైర్ల కాంతారావు, మట్టా రామకృష్ణ, తోట సుబ్బారావు, రాజబోయిన శ్రీను, మద్దెబోయిన నాగరాజు, శాంతినగర్ మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




# శ్రీ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త



కప్పల బంధం రోడ్డు నాయుడు వీధిలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా దేవి అలంకరణ ఎనిమిదో రోజు శవన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 17వ వార్డు పుర యువ కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్ దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారికి చీర అలంకరణ చేశారు. అందులో భాగంగా అన్నప్రాసన వేడుక కూడా చేయడం జరిగిందని రాజ్ కుమార్ తెలిపారు.

# నిరుపయోగంగా మంచినీటి పథకాలు

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు .

## చాలిచాలని నీటితో ఇబ్బందులు



కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

కల్లూరు మండలం మర్లపాడు, యజ్ఞ నారాయణపురం గ్రామాలలో గత పది సంవత్సరాలు క్రితం మిషన్ భగీరథ మంచినీటి పథకం ద్వారా నిర్మించిన ఈ ట్యాంకులు కు నీరు ఎక్కనందున ఉపయోగంలో లేనందున నిరుపయోగంగా మారాయి వీటికి నిర్మించిన నిధులు ఈ ట్యాంకు పని చేయనందున ప్రజల్లో నిధులు ఈ పథకం ద్వారా కరిగిపోయాయి అని ఆయా గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతిరోజు ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు లక్ష్యంగా ఈ ట్యాంకులను నిర్మించగా ఆ లక్ష్యానికి తూట్లు పడ్డాయి మండల పరిధిలోని ఇంకను పలు గ్రామాలలో ఇదేవిధంగా నీరు ట్యాంకులకు ఎక్కనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. వీటికి పైపులైన్లు నిర్మించిన కూడా సాంకేతికంగా నీరు ట్యాంకులకు ఎక్కడనందున ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు మండలంలో తరచూ మరమ్మత్తులు వస్తున్నందున నేరుగా మోటార్ ద్వారా ప్రజలకు అందిస్తున్నట్లు యజ్ఞ నారాయణపురం సర్పంచ్ వివరిస్తున్నారు. ట్యాంక్ మాత్రం నిరుపయోగంగా మారిందని సర్పంచ్ పేర్కొంటున్నారు. అదేవిధంగా మరల పాడు సర్పంచ్ కార్యదర్శులను వివరణ కోరగా సాంకేతిపరంగా నీరు ఎక్కడం లేదని వేరే పైపైన ద్వారా చేస్తున్నామని ఈ విధంగా పైపులను సాంకేతిపరంగా నిర్మించిన కూడా ట్యాంకు కు నీరు ఎక్కడం లేదని లేదని గ్రామ సర్పంచ్ వివరించారు.దీని వలన ట్యాంకులు నిరుపయోగంగా మారాయని ఆయా గ్రామాల సర్పంచులు వివరిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామాల ప్రజలు సర్పంచులను అధికారులను కోరుతున్నారు.

# పెనుబల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

పెనుబల్లి,అక్టోబర్ 18, ప్రభాతవార్త



పెనుబల్లి గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు మరియు యువత ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యలను తెలుసు కుంటున్న ఎమ్మెల్యే దృష్టికి గ్రామంలోని పలు కీలక సమస్యలను తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ తమ గ్రామాన్ని మోడల్ (ఆదర్శ) గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రామస్తులు, మహిళలు యువత తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ నగర్‌లో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు

కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త



సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ 16వ వార్డులో కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు దీర్ఘకాలం మన్నికగా ఉండేలా కౌన్సిలర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దశాబ్దాలుగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షపు నీరు నిలిచిపోవడం, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడం, దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలడం వంటి సమస్యలతో అంబేద్కర్ నగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో చిన్నారులు, మహిళలు, విద్యార్థులు అనారోగ్య సమస్యలతో సతమతమయ్యేవారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే సూచనలతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత 16వ వార్డులో చేపడుతున్న అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులకు, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కబడ్డీ కూతతో పసరలో క్రీడా సందడి!

గోవిందరావుపేట, ప్రభాతవార్త:

యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ, గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం పసర నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. మండల పరిధిలోని పది గ్రామాల నుంచి పది జట్లు పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాయి.కబడ్డీ కూతలు, ప్రత్యర్థి జట్లను నిలువరించే వ్యూహాలు, పట్టు విడవని పోరాటంతో క్రీడా ప్రాంగణం సందడిగా మారింది. గెలుపే లక్ష్యంగా ఆటగాళ్లు మైదానంలో హోరాహోరీగా తలపడుతూ ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడంతో పాటు, యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయి.మొబైల్ ఫోన్లు, ఇతర వ్యసనాలకు యువత దూరంగా ఉంటూ క్రీడల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీలను మరింత విస్తృతంగా నిర్వహిస్తే ప్రతిభగల క్రీడాకారులకు మంచి అవకాశాలు లభిస్తాయి.

# అంగరంగ వైభవంగా స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకుందాం...

## పూర్వ విద్యార్థి సంఘం కన్వీనర్ డాక్టర్ మట్ట...

సత్తుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త

సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ వేడుకలు జరుపుకోవాలని పూర్వ విద్యార్థులునిర్ణయించుకున్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్రంలోని ఏ కాలేజీలో జరగనటువంటి రీతిలో గొప్పగా జరుపుకునేందుకు పూర్వ విద్యార్థి సంఘ నాయకులు సన్నాహక సమావేశం డిగ్రీ కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థి సంఘం కన్వీనర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. డిసెంబర్ నెలలో కాలేజీ స్వర్ణోత్సవాలు జరుపుకోవడానికి పూర్వ విద్యార్థులు ఒక నిర్ణయానికి రావడంతో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకోవడానికి పలు కమిటీలు ఏర్పాటు చేయగా, అట్టి కమిటీల్లో ఉత్సాహవంతులైనటువంటి పూర్వ విద్యార్థులు చేరి స్వర్ణోత్సవాలు వేడుకలు విజయవంతం చేయటానికి కృషి చేయాలని పూర్వ విద్యార్థులు పలువురు సమావేశంలో సూచించారు. ఈ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు విజయవంతం కావడానికి పూర్వ విద్యార్థులతో పాటు నేటి జె.వి.ఆర్ విద్యార్థులు సైతం అందరూ కష్టపడి శ్రమించి అతి త్వరలో జరగనున్న ఈ వేడుకలను విజయవంతం చేయాలని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సమావేశంలో సూచించారు. ఈ కళాశాలలో దాదాపు 50 సంవత్సరాల క్రితం నుండి చదువుకున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులు నేడు ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయ రంగంలో పలు రకాల పదవుల్లో ,తదితర వివిధ రంగాల్లో స్థిరపడి ఎందరో మంచి స్థితిలో ఉన్నారు. ఈ కళాశాల మనది మన స్వర్ణోత్సవాలు మనం స్వయంగా జరుపుకుందాం అని పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి విరాళాలు రూపేనా ఇచ్చేవాళ్ళు ఇచ్చే విధంగా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు.ఈ కాలేజీ స్వర్ణోత్సవ వేడుకలు విజయవంతం కావడానికి 15 కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీ అట్టికమిటీల్లోఉత్సాహవంతులైన పూర్వ విద్యార్థులు చేరి సేవలందించాలని పలువురు సూచించారు. ప్రస్తుతం ఈ కమిటీల్లో ప్రధానమైన మూడు కమిటీలు అయిన ఆర్థిక శాఖ కన్వీనర్ గా దారా కృష్ణారావు, పబ్లిసిటీ కన్వీనర్గా జీ నరసింహారెడ్డి, సావనీరు కమిటీ కన్వీనర్ గా జీవి రమణ లను చురుకుగా శ్రద్ధతో పనిచేస్తారని ఏర్పాటు చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో ముందుగా ఈ కమిటీలు చురుకుగా పనిచేసి స్వర్ణోత్సవ వేడుకలు దిగ్విజయంగా నడిచే విధంగా పలువురు పూర్వ విద్యార్థులు వీరికి ఈ బాధ్యత లు కట్టబెట్టారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల సన్నాక సమావేశానికి ముఖ్యమైనటువంటి వారు పలు గ్రామాల నుంచి హాజరై న వారు పలు సూచనలు సలహాలువారిఅభిప్రాయాలను సమావేశంలో వ్యక్తం చేయడం జరిగింది.





# భక్తి భావంతో అన్నదానం.. అభినందనీయం

**మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**

**నాలుగో వార్డులో శ్రీ దుర్గా పరమేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం**

ప్రభాత వార్త ఖమ్మం రూరల్:



భక్తిశ్రద్ధలతో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో శ్రీ దుర్గా పరమేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ యువజన నాయకుడు బోయిన సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయనను శాలువాతో కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవరాత్రుల సందర్భంగా భక్తులు ఎంతో నిష్ఠతో అమ్మవారిని ఆరాధించడం, ఉత్సవాలను సామూహికంగా నిర్వహించడం మంచి సంప్రదాయమన్నారు. ఉత్సవాల నిర్వహణలో ప్రజలందరూ భాగస్వాములై పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి వేడుకలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. నవరాత్రులను ఎంతటి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారో, నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అదే స్ఫూర్తితో ప్రశాంత వాతావరణంలో, నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఉత్సవాల విజయవంతానికి కృషి చేస్తూ, ప్రజలను సమన్వయం చేసుకుంటూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన బోయిన సాయి యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ బోయిన కుమారి, కాంగ్రెస్ నాయకుడు బోయిన సంగయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## పనిలో అలసత్వం ప్రదర్శిస్తున్న ఎమ్మార్వో

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త అక్టోబర్ 18.**

తిరుమలాయపాలెం మండలంలోని హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన గుగులోతు రాంబాబు తనకు ఉన్న ఆస్తి గత 20 సంవత్సరాలుగా





సాగు చేసుకుంటూ వస్తున్నారు అతని కున్న పట్టా భూమిలో నుండి కొంత భాగం తన కుమార్తెకు పెండ్లి నిశ్చయం జరగా కట్న కానుకల కింద తన సొంత భూమిలో నుండి కొంత భాగాన్ని ఇచ్చే క్రమంలో గిఫ్ట్ డీడి గత నెల 17వ తారీఖున తీసి ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లగా ఈ భూమిపై కొంత ఎలిగేషన్ ఉన్నదని చెప్పిన ఎమ్మార్వో ఆ భూమిపై విచారణ చేసిన తర్వాత భూమి మీ కుమార్తెకు ఎక్కిస్తామని గత నెల రోజుల నుండి సాగదీస్తూ ఆరైని ఎంక్వయిరీ కి పంపించగా ఆర్ఐ పంచనామాలో ఇట్టి భూమికి ఎలాంటి గొడవలు లేవని విచారణలో తేలినా నా కూతురు పేరు మీదికి ఎక్కించడం లేదని కూతురు పెళ్లి దగ్గర పడడంతో తల్లితండ్రులు ఆవేదనకు గురై అయ్యా ఎమ్మార్వో గారు మా భూమిని మా అమ్మాయి పేరు మీదికి మార్చండి అని వేడుకున్నా మీరు ముందుగా బయటికి వెళ్ళండి అని దుర్భాషలాడుతూ నిస్సహాయంగా వారిపట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ మీరు ఇక్కడి నుంచి బయటికి వెళ్లిపోండని వారిని బయటికి పంపించారని ఈ పెండ్లి ఆగిపోతే మా కూతురు పరిస్థితి ఏంటని వారు ఆవేదనకు గురైతూ కాగితాలు వారి కూతురు భార్య భర్తలు కలిసి ఎమ్మార్వో ఆఫీస్ ముందు కూర్చొని ధర్నాకు దిగడం జరిగింది. ఇది చూసి అక్కడ ఉన్నటువంటి ఆఫీసుకు వచ్చిన ప్రజలు మీరే కాదు ఇంకెవరు వచ్చినా ఎమ్మార్వో ప్రజలతో మంచిగా మెలిగే తత్వాన్ని కోల్పోయి గొడవకు దిగుతున్నారని అక్కడ ఉన్నటువంటి ప్రజలు వాపోయారు ఇదంతా ఒక్క ఎత్తు అయితే పాలేరు నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ , గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు ఏ లోటు రాకుండా ప్రజా పాలన కొనసాగించాలని ఆత్రుతతో ప్రజల పక్షాన మంచి పాలన అందించాలనే విధంగా వారు చేస్తున్న కృషికి తూట్లు పొడిచే విధంగా మచ్చ తెచ్చే విధంగా ఎమ్మార్వో ప్రజల పక్షాన గొడవలకు దిగుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలాంటి ఆఫీసర్స్ పై ప్రజలకు మంచి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తిరుమలాయపాలెం మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# పలు డివిజన్లకు అధ్యక్ష, కార్యదర్శులు..

ప్రభాతవార్త ఖమ్మం రూరల్ :



ఏదులాపురం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో పాటు పలు వార్డులకు నూతన అధ్యక్షులను ఆదివారం నియమించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ నియామకాలు చేపట్టినట్లు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ కిషోర్ నాయక్ తెలిపారు.

**నూతన అనుబంధ సంఘాల అధ్యక్షులు..**

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుర్రం రాకేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా బానోత్ సాయి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నాజెంకల రాణి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పల్లెర్ల పాండు, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా బానోత్ కిషన్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడిగా వెంపటి రవి, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా షేక్ హుస్సేన్ నియమితులయ్యారు.

**వార్డుల వారీగా నూతన అధ్యక్షులు..**

1వ వార్డు తిప్పిరెడ్డి అభినవ్ రెడ్డి, 5వ వార్డు బొల్లికొండ వెంకన్న, 6వ వార్డు కొర్ర మురళి, 7వ వార్డు కర్లపూడి భద్రకాళి, 9వ వార్డు భైరు ఉపేందర్, 11వ వార్డు సామినేని చిన్న నాగయ్య, 12వ వార్డు పొదిల తిరుపతిరావు, 13వ వార్డు కసబోయిన శ్రీనివాసరావు, 14వ వార్డు ఎలుగోటి వెంకటేశ్వర్లు, 15వ వార్డు బండారు శ్రీను, 16వ వార్డు బోడపాట్ల రమేష్, 18వ వార్డు దంతాల నాగరాజు, 19వ వార్డు కుర్రి హుసన్, 20వ వార్డు రొంటి రామకృష్ణ, 21వ వార్డు వేముల రాంబాబు, 22వ వార్డు ధరావత్ కీమా నాయక్, 23వ వార్డు మారం వెంకట రామిరెడ్డి, 24వ వార్డు బానోత్ మోహన్, 25వ వార్డు ధరావత్ నారాయణ, 26వ వార్డు బానోత్ సునీల్, 27వ వార్డు సురభి సూరజ్ కిరణ్, 28వ వార్డు నూకల రామ్మోహన్ రెడ్డి, 29వ వార్డు మిరియాల నరున్ తేజ్, 30వ వార్డు కొట్టం రంజిత్ రెడ్డి, 31వ వార్డు గణపారపు వీరన్న, 32వ వార్డు రామిశెట్టి రమేష్‌ను వార్డు అధ్యక్షులుగా ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ భైరు హరినాథ్ బాబు, మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, అజ్మీర అశోక్ నాయక్, సురేష్ నాయక్, గరుడ రమేష్, గణపారపు వీరన్న, వెంపటి సురేష్, వెంపటి రవి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులంతా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

## ప్రతిభకు పట్టం.. భద్రకాళికి కాంగ్రెస్ పగ్గాలు!

# పొంగులేటి అనుచరురాలిగా గుర్తింపు

**ఎదులాపురం మున్సిపాలిటీ 7వ వార్డు అధ్యక్షురాలిగా నియామకం**

ప్రభాత వార్త ఖమ్మం రూరల్:

రాజకీయాల్లో నిబద్ధతకు, పార్టీ పట్ల అంకితభావానికి తగిన గుర్తింపు లభిస్తే కార్యకర్తల్లో నూతనోత్సాహం నిండుతుంది. పార్టీ కోసం పనిచేసే వారికి బాధ్యతలు అప్పగించడం ద్వారా భవిష్యత్తులో మరింత బలోపేతానికి మార్గం సుగమమవుతుంది. ఈ నేపథ్యంలో ఎదులా పురం మున్సిపాలిటీ 7వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్లపూడి భద్రకాళి నియమితులవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, కాంగ్రెస్ శ్రేణులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న భద్రకాళికి ఈ బాధ్యత దక్కడం ఆమె రాజకీయ ప్రస్థానంలో మరో ముందడుగుగా భావిస్తున్నారు. పొంగులేటి అనుచరురాలిగా ప్రత్యేక గుర్తింపు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరురాలిగా పేరు పొందిన భద్రకాళి, కాంగ్రెస్ పార్టీతో తన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పార్టీ నాయకత్వంపై విశ్వాసం, స్థానికంగా పార్టీ కార్యకలాపాల్లో భాగస్వామ్యం వంటి అంశాలు ఆమెకు గుర్తింపును తీసుకొచ్చాయి. ఈ క్రమంలో 7వ వార్డు అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం ఆమెపై పార్టీ ఉంచిన



నమ్మకానికి ప్రతీకగా నిలుస్తోంది. పొంగులేటి అనుచర వర్గంలో ఆమెకు ఉన్న గుర్తింపు ఈ నియామకంతో మరింత చర్చనీయాంశంగా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం వార్డు స్థాయిలో పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, స్థానిక సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం వంటి బాధ్యతలు వార్డు అధ్యక్షులకు కీలకంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో భద్రకాళి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడంతోపాటు కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సి ఉంటుంది. మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం స్థానిక రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతున్న తరుణంలో భద్రకాళికి వార్డు అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం మహిళా నాయకత్వానికి ప్రోత్సాహంగా నిలుస్తోంది. పార్టీ కోసం కృషి చేసే మహిళా కార్యకర్తలకు తగిన అవకాశాలు కల్పిస్తే క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపాలిటీ 7వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్లపూడి భద్రకాళి నియామకం ఆమె రాజకీయ ప్రయాణంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. పొంగులేటి అనుచరురాలిగా ఉన్న గుర్తింపును ప్రజల్లో పార్టీకి మరింత బలం చేకూర్చేలా మలుచుకుంటూ ఆమె ఏ మేరకు ముందుకు సాగుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# సూపర్ ఎల్‌నినో ఎదుర్కొనేందుకు కార్యాచరణ తయారు చేయాలి

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి..**

**తాగునీటికి ప్రాధాన్యత... యాసంగిలో వరి సాగు చేయవద్దు**

**భూగర్భ జలాల పరిరక్షణకు అనుమతులు లేని బోర్లు, ఆటో స్టార్టర్ల వినియోగాన్ని అరికట్టాలి**

**విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోఓల్టేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు**

**చెరువుల నింపుదల, తాగునీటి నిల్వల సంరక్షణకు ప్రాధాన్యత**

**పశుగ్రాసం, పశువుల తాగునీటికి ఏర్పాట్లు చేయాలి**

**ఎల్నినో పరిస్థితులపై ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఉన్నతాధికారులతో సమీక్షించిన ప్రత్యేక అధికారి**

ఖమ్మం బ్యూరో,(ప్రభాతవార్త): సూపర్ ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు రానున్న 8 నెలల్లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం, విద్యుత్, సాగునీరు, త్రాగునీరు, భూగర్భ జలాల పరిరక్షణకు పకడ్బందీ కార్యాచరణ తయారు చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.

ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి సమీక్షి ంచారు.

ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఏడాది వర్షపాతంతో పోల్చి ప్రస్తుత ఏడాది మండలాల



వారీగా వర్షపాత వివరాలను పరిశీలించాలని, లోటు వర్షపాతం నమోదైన మండలాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు తగ్గుతున్న మండలాలను గుర్తించి, రానున్న రోజుల్లో వాటి పరిస్థితిపై క్రమం తప్పకుండా అంచనాలు రూపొందించాలని, ఈ వివరాలను రైతులకు తెలియజేయాలని ఆదేశించారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న 8 నెలలకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని, అవసరమైన సహకారం కోసం ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు. సమీక్షలో చర్చించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియజేయ నున్నట్లు అన్నారు.

**భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు:**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో 5 మీటర్లు, ఎర్రుపాలెం మండలంలో 6.5 మీటర్లు, ఏన్కూరు, సత్తుపల్లి మండలాల్లో 5 మీటర్లకు పైగా భూగర్భ జలమట్టం తగ్గినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దమ్మపేట, అశ్వారావుపేట, కొత్తగూడెం, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో 10 మీటర్లకు పైగా భూగర్భ జలమట్టం తగ్గినట్లు పేర్కొన్నారు.

భూగర్భ జలాలను పరిరక్షి ంచేందుకు అనధికారికంగా బోర్లు వేయడం, నీటిని తోడుకోవడాన్ని నియంత్రించాలని, వ్యవసాయ బోర్లకు ఏర్పాటు చేసిన ఆటో స్టార్టర్లను తొలగించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల వల్ల పంపులు, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, డీటీఆర్‌లపై భారం పెరిగే అవకాశం ఉన్నందున ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

**ప్రస్తుత ఖరీఫ్ పంటల పరిరక్షణకు ప్రాధాన్యం:**

ప్రస్తుతం సాగులో ఉన్న ఖరీఫ్ పంటలను కాపాడటం అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. ఒకటి లేదా రెండు తడులు అందిస్తే పంటను కాపాడగలిగే పరిస్థితుల్లో సమీపంలోని అన్ని నీటి వనరులను పరిశీలించి, సాధ్యమైన చోట నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. భక్త రామదాసు ప్రాజెక్టు పంపుల మరమ్మతులను వెంటనే పూర్తి చేసి, వీలైనంత త్వరగా నీటి పంపింగ్ చేయాలని సూచించారు. ప్రాజెక్టుల గేట్లు, అవసరమైన చిన్నపాటి మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వర్ధాదార చెరువుల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా త్రాగునీటి అవసరాలకే వినియోగించాలని ప్రత్యేక అధికారి సూచించారు. చెరువుల్లో నీటిని నిల్వ ఉంచడం ద్వారా భూగర్భ జలమట్టం మెరుగుపడుతుందని తెలిపారు.

**రానున్న 8 నెలలకు తాగునీటి ప్రణాళిక:**

రానున్న 8 నెలల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు అవసరమైతే ఒకటి లేదా రెండు తడులకు మాత్రమే నీటిని విడుదల చేయాలని, ప్రస్తుత పంటలను కాపాడిన అనంతరం మిగిలిన నీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు.

**విద్యుత్ సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి:**

అనధికారిక విద్యుత్ కనెక్షన్ల కారణంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) అధిక భారాన్ని ఎదుర్కొంటున్నాయని, వాటిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. గ్రామాల వారీగా మూడు ఫేజ్‌ల విద్యుత్ సరఫరా సమయాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని, ఫీడర్లలో తక్కువ ఓల్టేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పశువులకు నీరు, పశుగ్రాసం:**

వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశువులకు అవసరమైన నీరు, పశుగ్రాసం అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ప్రత్యేక అధికారి సూచించారు. గ్రామాల్లో పశువులకు నీటి తొట్లు నిర్మించేందుకు వీబీ జి రాంజీ పథకాన్ని వినియోగించుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**భూగర్భ జలాల పరిస్థితి**

ఖమ్మం జిల్లాలో సెప్టెంబర్ 2026 నాటికి భూగర్భ జలమట్టం 3.56 మీటర్లుగా నమోదైందని, గత ఏడాది ఇదే సమయంలో 2 మీటర్లుగా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 2026లో భూగర్భ జల మట్టం 5.02 మీటర్లుగా ఉండగా, సెప్టెంబర్‌లో కురిసిన తుపాను వర్షాల కారణంగా మెరుగుదల కనిపించిందని వివరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, ఇరిగేషన్, భూగర్భజల, విద్యుత్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కళా, సాంస్కృతిక ప్రతిభకు వేదికకల్చరల్ మీట్ పోటీలు ప్రారంభం

**కోల్ ఇండియా స్థాయిలో సత్తా చాటాలని పిలుపు**

రుద్రంపూర్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త): సింగరేణి కార్మికుల్లో దాగి ఉన్న కళా, సాంస్కృతిక ప్రతిభను వెలికితీసేందుకు కొత్తగూడెం



ఏరియాలో కల్చరల్ మీట్ డిపార్ట్‌మెంటల్ పోటీలు ప్రారంభమయ్యాయి. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ) ఆధ్వర్యంలో ఆదివారం రుద్రంపూర్‌లోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఈ పోటీలు నిర్వహించారు. డిప్యూటీ పర్సనల్ మేనేజర్ జి. హరీష్, ఏఐటీయూసీ ప్రతినిధి ఎం. మధుకృష్ణ, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.. కళలు, సంస్కృతి వ్యక్తిగత వికాసానికి, సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రాంతీయ, కంపెనీ స్థాయితో పాటు కోల్ ఇండియా పోటీల్లోనూ బహుమతులు సాధించి కొత్తగూడెం ఏరియాకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. కార్మికుల్లోని ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ రాజశేఖర్, క్రీడాకారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## బొగ్గు నాణ్యతలో రాజీ వద్దు.. భద్రతను విస్మరించొద్దు!

**ఆర్‌సీహెచ్‌పీని తనిఖీ చేసిన సింగరేణి డైరెక్టర్ ఎల్.వి. సూర్యనారాయణ**

రుద్రంపూర్, అక్టోబర్ 18 (ప్రభాతవార్త): బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో నాణ్యత, కార్మికుల భద్రత కీలకమని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్‌సీహెచ్‌పీ)ను ఏరియా జీఎం సీహెచ్. వెంకటరమణతో కలిసి తనిఖీ చేశారు. ప్లాంట్‌లో బొగ్గు



నిల్వలు, క్రషింగ్, లోడింగ్ వ్యవస్థలు, కన్వేయర్ బెల్టుల పనితీరును పరిశీలించారు. రోజువారీ ఉత్పత్తి, రవాణా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంతో పాటు ప్రతి దశలోనూ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని, నాణ్యతా లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏరియా అధికారులు, ఇంజనీరింగ్, భద్రతా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**ఐటీడీఏ పీఓ బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

భద్రాచలం, అక్టోబర్ 18(ప్రభాతవార్త): భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్, సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ



ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచించారు. ఈ మేరకు ఆదివారం వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదుల ను లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు. సంబంధిత శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సోమవారం ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాలకు తప్పనిసరిగా చేరుకో వాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించే ఈ కార్యక్రమాలకు అధికారులు సమయపాలన పాటించాలని తెలిపారు.

## అక్టోబర్ 21 నుంచి ఆర్థిక సమ్మిళిత శిబిరాలు

**గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థల్లో ప్రత్యేక క్యాంపులు కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, అక్టోబర్ 18 (ప్రభాతవార్త): జిల్లాలో అర్హులందరికీ బ్యాంకింగ్, బీమా, పింఛను సేవలు అందించేందుకు అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు ఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరాల్లో జన్‌ధన్ ఖాతాల ప్రారంభం, బీమా, పెన్షన్ పథకాల్లో నమోదు, ఆధార్ అనుసంధానం, రీకేవైసీ, నిష్క్రియ ఖాతాల పునరుద్ధరణ, రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ వంటి సేవలు అందించనున్నారు. డిజిటల్ మోసాల నివారణ, క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులపై అవగాహన కల్పించనున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థ పరిధిలో కనీసం ఒక శిబిరం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు, బ్యాంకు సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులు శిబిరాలకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రజలు ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, మొబైల్ నంబర్ తదితర వివరాలతో శిబిరాలకు హాజరై ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.